Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు,అనంతపురం | సంపుటి : 03 | సంచిక : 141, | పేజీలు : 08, | వెల రూ. 4 రూ/ | మంగళవారం 16 - 12 - 2025



పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం : మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి
2లో

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

## అభివృద్ధి, సంక్షేమంలో
# రాజీ పడొద్దు

- పోలవరం ఎమ్మెల్యే బాలరాజుతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్
- పోలవరం నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



అమరావతి: 'ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో ఏ దశలోనూ రాజీ పడకూడదు. గెలిచిన ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రజలకు సంతృప్తి కలిగించేలా పని చేయాలి' అని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధితో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించాలని పవన్‌కల్యాణ్ నిర్ణయించారు. దీనిలో భాగంగా జనసేన ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరితో ఆయన విడివిడిగా (వన్ టూ వన్) భేటీ కానున్నారు. శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో తొలి సమావేశం నిర్వహించారు.

## మార్చి 31కల్లా నక్సలిజాన్ని
# అంతమొందిస్తాం

- సాయుధ వామపక్ష ఉద్యమం నిరుపయోగం
- శాంతి మాత్రమే అభివృద్ధి బాటల్ని పరుస్తుంది
- ఛత్తీస్‌గఢ్‌లో అమిత్ షా పునరుద్ఘాటన




రాయపూర్: నక్సలిజం నల్లతాచు పడగనీడ కారణంగా దేశంలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి ఫలాలను అందుకోలేకపోయాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకల్లా మిగతా..2లో




## భక్తులకు 'ఏఐ చాట్‌బాట్' సేవలు
## వచ్చేస్తోంది...
# శ్రీవారి 'ఏఐ' సేవక్

15 రోజుల్లో అందుబాటులోకి
13 భాషల్లో సమాచారం..
క్షణాల్లో సమాధానం

తిరుపతి: వారణాసి నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి రావాలనుకున్న ఓ భక్తుడికి సేవా టికెట్లపై సందేహం వచ్చింది. కాల్ సెంటర్‌కు ఫోన్‌చేస్తే లైన్ బిజీ. పోనీ మెయిల్ పెడదామంటే సమాధానం అనుకున్న సమయానికి వస్తుందో లేదో తెలియదు. ఇంగ్లిష్, హిందీ అంతంత మాత్రమే వచ్చు.. తన మాతృభాషలో సమాచారం దొరకదు. ఇది తిరుమల వచ్చే చాలామంది భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బంది.. మిగతా..2లో


2లో

## రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతం: పురందేశ్వరి

- ఎన్టీఆర్ చారిత్రక పోరాటానికి స్వర రూపం.. ఘనంగా ఆడియో బుక్ విడుదల
- హాజరైన ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి
- ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనదని వెల్లడి
- సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు నిలిచిపోతుందని ఉద్ఘాటన


2లో

## ఏపీ రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు గుడ్ న్యూస్

- అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ల పునరుద్ధరణ
- 4,929 మంది లబ్ధిదారులకు తిరిగి ప్రయోజనం
- నెలకు రూ.5 వేల చొప్పున సాయం అందించేందుకు నిర్ణయం
- త్వరలో దరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపట్టిన అధికారులు
- గత ప్రభుత్వం రద్దు చేసిన పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్న సీఆర్‌డీఏ

## అక్కడ ఆగమాగం..
# ఇక్కడ అమోఘం

కోల్‌కతాలో మెస్సి పర్యటన గందరగోళం

హైదరాబాద్‌లో సూపర్ సక్సెస్




హైదరాబాద్: మెస్సి మెస్సి మెస్సి.. కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికులందరికీ ఇదే జపం! ఈ ఆట గురించి పెద్దగా తెలియని వాళ్లు సైతం అతడి రాక కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన పరిస్థితి! కానీ దేశంలో ఫుట్‌బాల్‌ను అమితంగా ప్రేమించే నగరమైన కోల్‌కతాలో ఈ సాకర్ మాంత్రికుడి ఈవెంట్ అస్తవ్యస్తంగా మారి, తీవ్ర గందరగోళం నెలకొన్న సమయాన.. మెస్సికిది విఫల పర్యటన కాబోతోందా? తర్వాతి కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం కొనసాగుతాయా? అని ఎన్నో అనుమానాలు! మిగతా..2లో


## రూ.108 @ రూ.11,461




చిత్రంలో కనిపిస్తున్న రూ.108 నాణెం నిజమైనదే. శ్రీఉత్తరాది పీఠానికి చెందిన శ్రీసత్య ప్రమోద తీర్థ స్వామీజీ 108వ జయంతిని పురస్కరించుకొని 40 గ్రాముల వెండితో తయారు చేసిన ఈ నాణేన్ని ఆగస్టులో కేంద్రం విడుదల చేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన నాణేల సేకర్త పుత్సా కృష్ణ కామేశ్వర్ హైదరాబాద్ టంకశాల నుంచి రూ.11,461 చెల్లించి దాన్ని కొనుగోలు చేశారు.

## దేశంలో ఎగుమతుల విలువల రాష్ట్రాల్లో తెలంగాణకు ఏడో స్థానం

- గుజరాత్ ఫస్ట్.. చండీగఢ్ లాస్ట్
- ఎగుమతులు అదుర్స్
- ఎగుమతుల విషయంలో తెలంగాణ గణనీయ వృద్ధిని సాధిస్తోంది
- ఒక్క ఏడాదిలోనే 5 వేల మిలియన్ డాలర్లకుపైగా రాష్ట్ర ఎగుమతుల విలువలో పెరుగుదల
- 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి ఎగుమతుల మొత్తం విలువ 14,026 మిలియన్ డాలర్లు
- 2024 - 25లో అది 19,123 మిలియన్ డాలర్లకు చేరింది




హైదరాబాద్: ఎగుమతుల విషయంలో తెలంగాణ గణనీయ వృద్ధిని సాధిస్తోంది. ఒక్క ఏడాదిలోనే 5 వేల మిలియన్ డాలర్లకుపైగా రాష్ట్ర ఎగుమతుల విలువలో పెరుగుదల నమోదయింది. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి ఎగుమతుల మొత్తం విలువ 14,026 మిలియన్ డాలర్లు కాగా.. 2024 - 25లో అది 19,123 మిలియన్ డాలర్లకు చేరిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గణాంకాలు వెల్లడించాయి. ఈ మేరకు ఆర్‌బీఐ శుక్రవారం విడుదల చేసిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ - 2024- 25లో గత ఎనిమిదేళ్ల (2017 - 18 నుంచి) ఎగుమతుల గణాంకాలను వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం దేశంలో ఎగుమతుల విలువలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణకు ఏడో స్థానం లభించింది.

మిగతా..2లో


2లో

## తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారు

- ఎమ్మెల్యే హరీశ్ రావు
- డబ్బు సంచులతో ప్రలోభ పెట్టారని, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణ
- ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు చూశారన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని వ్యాఖ్య

## ఏపీ ప్రాజెక్టును అడ్డుకోండి..
## మా వాటికి అనుమతులివ్వండి


2లో

- పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టును అడ్డుకోవాలని కేంద్రానికి తెలంగాణ విజ్ఞప్తి
- పాలమూరు-రంగారెడ్డి తొలిదశకు అనుమతులు ఇవ్వాలని కోరిన ఉత్తమ్
- ఏపీ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్న తెలంగాణ ప్రభుత్వం
- ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును నిలువరించాలని కేంద్రానికి వినతి

రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు నిధులు, అనుమతులు కోరిన తెలంగాణ

## అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు.. ఇద్దరి మృతి

మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు


2లో

పరీక్షల సమయంలో ఇంజినీరింగ్ భవనంలో ఘటన

నిందితుడి కోసం భారీ ఎత్తున కొనసాగుతున్న పోలీసుల గాలింపు

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతి

## అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు: డీకే శివకుమార్

జనవరి 6న డీకే శివకుమార్ సీఎం అవుతారన్న ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్


2లో

సొంత ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

ఇక్బాల్ పై చర్యలు తీసుకోవాలని వ్యాఖ్య

పార్టీలో గ్రూపులు లేవని, తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని డీకే స్పష్టీకరణ

## ఏపీ ప్రాజెక్టును అడ్డుకోండి..
# మా వాటికి అనుమతులివ్వండి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును తక్షణమే అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లకుండా కేంద్ర జల సంఘం సహా ఇతర సంస్థలను నియంత్రించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి కార్యదర్శి వి.ఎల్.కాంతారావుకు లేఖ రాశారు. పాత పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకే పేరు మార్చి, డీపీఆర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లు పిలిచిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. వరద నీటిపై ఆధారపడిన ఈ ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయని గుర్తుచేశారు. ఈ అంశంపై రేపు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి ప్రతిగా తమ వాదన వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దని ఏపీ ప్రభుత్వం కేవియట్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఒకవైపు ఏపీ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూనే, తమ రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని తెలంగాణ కోరింది. మైనర్ ఇరిగేషన్ కింద ఆదా చేసిన 45 టీఎంసీల నీటితో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తొలిదశకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచేందుకు భూసేకరణ చేపట్టడాన్ని నిలువరించాలని కోరింది. వీటితో పాటు సమ్మక్కసాగర్ డీపీఆర్‌కు తుది అనుమతులు, ప్రాణహిత-చేవెళ్ల, సీతారామ, ముక్తేశ్వర్ వంటి పలు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన కింద ఆర్థిక సహాయం అందించాలని కేంద్రానికి విన్నవించింది.

# దేశంలో ఎగుమతుల విలువల రాష్ట్రాల్లో తెలంగాణకు ఏడో స్థానం

మొదటి పేజి తరువాయి

ఐటీ, ఫార్మానే కీలకం

తెలంగాణ రాష్ట్రం నుంచి ఎక్కువగా ఫార్మా, ఐటీ రంగాల నుంచే ఎగుమతులు జరుగుతున్నాయి. ఈ రెండు రంగాల నుంచి డ్రగ్ ఫార్ములేషన్లు, బల్క్ డ్రగ్స్, సాఫ్ట్‌వేర్ సంబంధిత ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2024 - 25లో ఐటీ ఉత్పత్తుల ఎగుమతులున్న రాష్ట్రాల్లోనే ఎక్కువగా పెరుగుదల నమోదైందని.. తెలంగాణకు ఐటీకి తోడు ఫార్మా ఎగుమతులు భారీగా ఉండటం వల్లే అత్యధిక పెరుగుదల నమోదైందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇంజనీరింగ్ సామగ్రి, రసాయనాలు, ఏరోస్పేస్ పరికరాలతోపాటు విత్తనాలు, బియ్యం, పత్తి లాంటి వ్యవసాయ రంగ ఉత్పత్తుల ఎగుమతులు కూడా తెలంగాణ నుంచి కొనసాగుతున్నట్లు ఆర్‌బీఐ నివేదిక తెలిపింది.

గుజరాత్ ఫస్ట్.. చండీగఢ్ లాస్ట్

దేశంలోనే అత్యధికంగా గుజరాత్ నుంచి ఎగుమతులు జరుగుతున్నట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెబుతున్నాయి. 2017 - 18లోనే దాదాపు 70 మిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు చేసిన ఆ రాష్ట్రం.. 2024 - 25 నాటికి 1,16,332 మిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను ఇతర దేశాలకు పంపింది. అయితే గత మూడేళ్లుగా గుజరాత్ ఎగుమతుల విలువల్లో తగ్గుదల నమోదవుతోంది. 2022%-%23లో 1.46 లక్షల మిలియన్ డాలర్లుగా ఉన్న గుజరాత్ ఎగుమతులు.. ఆ తర్వాతి ఏడాదిలో 1.34 లక్షలకు, దాని తర్వాతి ఏడాదిలో 1.16 లక్షల మిలియన్ డాలర్లకు తగ్గాయి. ఇక కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో దేశంలోకెల్లా ఎగుమతుల విలువలు అతితక్కువగా ఉన్నాయి. 2024 - 25లో అక్కడి నుంచి జరిగిన ఎగుమతుల మొత్తం విలువ 14 మిలియన్ డాలర్లు మాత్రమే. మరోవైపు తెలంగాణ కంటే ఎక్కువ ఎగుమతుల విలువ నమోదైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ నిలిచాయి.

# భక్తులకు 'ఏఐ చాట్‌బాట్' సేవలు

మొదటి పేజి తరువాయి

ఇలాంటి నిరీక్షణకు, భాషాపరమైన ఇబ్బందులకు చెక్‌పెడుతూ.. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే కోట్ల మంది భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా తితిదే మరో ముందడుగు వేసింది. ఇప్పటికే ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉండగా.. భక్తుల సందేహాలను తక్షణం నివృత్తి చేసేందుకు, డిజిటల్ సేవలను మరింత చేరువ చేసేందుకు ఏఐ ఆధారిత 'చాట్‌బాట్'ను మరో 15 రోజుల్లో అందుబాటులోకి తీసుకురానుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహకారం, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) క్లౌడ్ వేదికగా ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రానుంది.

మానవ ప్రమేయం లేకుండా..

ప్రస్తుతం తితిదే కాల్ సెంటర్లు, ఈమెయిళ్లు, సామాజిక మాధ్యమాల ద్వారా భక్తులు పెద్దఎత్తున వినతులు, ప్రశ్నల రూపంలో సంప్రదిస్తున్నారు. దర్శన టికెట్లు, వసతి, రవాణా, రిఫండ్ల వంటి అంశాలపై భక్తులు అడుగుతున్న సందేహాలకు సమాధానం ఇవ్వడంలో మానవ వనరుల పరిమితులతో జాప్యం జరుగుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు 24 గంటలూ నిరంతరాయంగా పనిచేసే ఏఐ చాట్‌బాట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

ఏటా రూ.50 లక్షల వ్యయం

క్లౌడ్ సేవల కోసం నెలకు సుమారు రూ.4 లక్షల చొప్పున, ఏడాదికి పన్నులు మినహాయించి దాదాపు రూ.50 లక్షల వరకు ఖర్చవుతుందని అంచనా. వినియోగాన్ని బట్టి ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిపేలా తితిదే బోర్డు నిర్ణయం తీసుకుంది.

సేవలు ఇలా

ఇది ఒకేసారి వేల సంఖ్యలో భక్తులతో సంభాషించగలదు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 13 భారతీయ భాషల్లో సేవలందించనుంది. దర్శన టికెట్ల బుకింగ్ ప్రక్రియలో మార్గనిర్దేశం చేయడంతో పాటు రియల్ టైమ్ సమాచారం అందిస్తుంది. టైప్ చేయడమే కాకుండా.. 'స్పీచ్ టు టెక్స్ట్', 'టెక్స్ట్‌టు స్పీచ్' వంటి ఆధునిక ఫీచర్లు ఉండనున్నాయి.

# అక్కడ ఆగమాగం.. ఇక్కడ అమోఘం

మొదటి పేజి తరువాయి

అని ఎన్నో అనుమానాలు! కానీ ఉదయం కోల్‌కతా నేర్పిన పాఠంతో రాత్రి మెస్సి ఈవెంట్‌ను పకడ్బందీగా నిర్వహించి సాకర్ ప్రియులను అమితానందంలో ముంచెత్తింది మన హైదరాబాద్! మెస్సి మాయాజాలానికి ఉప్పల్ స్టేడియంలోని 40 వేల మంది అభిమానులు ఉప్పొంగిపోయారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అర్జెంటీనా దిగ్గజం ఆడిన సరదా ఆట కావాల్సినంత కిక్కిచ్చింది. ఆట మాత్రమే కాక మెస్సి ప్రతి అడుగూ స్టేడియాన్ని హోరెత్తించింది. కోల్‌కతా అనుభవంతో మెస్సిని ఎక్కువమంది చుట్టుముట్టకుండా స్వేచ్ఛగా వదిలేయడంతో అభిమానులు అతణ్ని తనివితీరా చూసుకున్నారు. మెస్సి ప్రతి చర్యనూ ఆస్వాదించారు. హైదరాబాద్ ఈవెంట్ ఏ గందరగోళం లేకుండా, ప్రశాంతంగా, ఉత్సాహభరితంగా సాగడంతో మెస్సి సైతం ఎంతో హుషారుగా కనిపించాడు. తనపై ఇంత ప్రేమ చూపిస్తున్న భారత అభిమానులకు కృతజ్ఞతలు చెప్పాడు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్న కార్యక్రమంలో అర్జెంటీనాకే చెందిన రోడ్రిగో డి పాల్, ఉరుగ్వే స్టార్ ఆటగాడు లూయిస్ సువారెజ్ సైతం సందడి చేశారు.

### అభిమానుల్లో జోష్.. చిన్నారులు ఖుష్

దేశంలో ఫుట్‌బాల్‌కు అత్యంత ఆదరణ ఉన్న నగరం కోల్‌కతా. మూడు రోజుల భారత పర్యటనను అక్కడి నుంచే మొదలు పెట్టాలని నిర్ణయించుకుంది మెస్సి బృందం. దీంతో ఆరంభమే అదిరిపోతుందని అంతా అనుకున్నారు. కానీ అనూహ్యంగా సాల్ట్ లేక్ స్టేడియంలో మెస్సి ఈవెంట్ గందరగోళంగా మారింది. వేల రూపాయలు ఖర్చు పెట్టి టికెట్లు కొన్న అభిమానులకు సరిగా మెస్సి దర్శనం కూడా జరగలేదు. రాజకీయ నాయకులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున మెస్సిని చుట్టుముట్టడంతో ఆ కార్యక్రమంలో ఏదీ ప్రణాళిక ప్రకారం సాగలేదు. కానీ ఉదయం ఆ గందరగోళం తర్వాత రాత్రి హైదరాబాద్‌లో మాత్రం మెస్సి ఈవెంట్ ఎంతో ఆహ్లాదభరితంగా, స్ఫూర్తిదాయకంగా సాగింది. ఎంతో ఖర్చు పెట్టి ఈ ఈవెంట్‌కు వచ్చిన అభిమానులకు పూర్తి సంతృప్తినిచ్చేలా మెస్సి మైదానంలో గంట పాటు సందడి చేశాడు. మరోవైపు చిన్నారుల్లో ఎంతో స్ఫూర్తి నింపేలా ఈ ఈవెంట్లో కొన్ని ముఖ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎగ్జిబిషన్ మ్యాచ్, పెనాల్టీ షూటౌట్‌లో సందడి చేయడంతో పాటు మెస్సి, రోడ్రిగో, సువారెజ్ చిన్నారులకు ఫుట్‌బాల్ చిట్కాలు నేర్పించారు. స్టేడియంలో మూడు చోట్ల ఏర్పాటు చేసిన క్లినిక్‌లలో పిల్లలతో కలిసి డ్రిబ్లింగ్.. పాస్‌లు ఆడారు. చిన్నారులకు ఫుట్‌బాల్ ఎలా ఆడాలో ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. ఫుట్‌బాల్‌ను నియంత్రించడం, పాస్ ఇవ్వడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పిల్లలకు చూపించారు. ఓవైపు సీఎం రేవంత్‌రెడ్డి, మరోవైపు మెస్సి.. ఆ ఇద్దరి మధ్యలో పిల్లలు.. బంతిని ఒక్కొక్కరు మరోవైపు కిక్ కొడుతూ స్టేడియంలోని అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. చిన్నారులతో కలిసి మైదానంలో నిమిషాలు పాటు ఫుట్‌బాల్ ఆడిన మెస్సి.. వారికి సూచనలు ఇస్తూ ప్రోత్సహించారు. ఫుట్‌బాల్ దిగ్గజం ఇచ్చిన సూచనలతో పిల్లల ఉత్సాహం రెట్టింపైంది. సుమారు 20 నిమిషాల పాటు రేవంత్, మెస్సి, రోడ్రిగో, సువారెజ్‌లు పిల్లలతో సరదాగా గడిపారు. వాళ్లతో ఫొటోలు తీసుకున్నారు. స్టేడియమంతా తిరుగుతూ అభివాదం చేశారు. స్టాండ్స్‌లోకి ఫుట్‌బాల్‌లు తరలిస్తూ అభిమానుల్లో జోష్ నింపారు.

మెస్సితో 'లక్ష్య' అమూల్య ఆట

అర్జెంటీనా దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు లియోనల్ మెస్సిని చూడాలని వేలమంది అభిమానులు తపించారు. కానీ కొంతమంది చిన్నారులకు అతడితో ఆడే అవకాశం కూడా దక్కింది. వారిలో 'ఈనాడు' లక్ష్య క్రీడాకారిణి అమూల్య నందిని కూడా ఉంది. శనివారం ఉప్పల్ స్టేడియంలో మెస్సి జట్టుతో జరిగిన స్నేహపూర్వక మ్యాచ్‌లో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని సింగరేణి ఆర్ఆర్ జట్టుకు నందిని ప్రాతినిధ్యం వహించింది.

# అభివృద్ధి, సంక్షేమంలో రాజీ పడొద్దు

మొదటి పేజి తరువాయి

పోలవరం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. పెండింగ్ పనుల గురించి తెలుసుకున్నారు. నియోజకవర్గానికి దక్కిన నామినేటెడ్ పోస్టుల అంశాన్ని ఉప ముఖ్యమంత్రి చర్చించారు.

ఎమ్మెల్యేలే సమస్యల్ని గుర్తించి, పరిష్కరించాలి

'అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ఎమ్మెల్యేలూ ఆ దిశగా వెళ్లాలి. ఐఎస్ జగన్నాథపురం పర్యటనకు వచ్చినప్పుడు తిమ్మనకుంట- గవరవరం రోడ్డు లేక రెండు దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్న అంశాన్ని ఒక మహిళ నా దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి సమస్యలను ఎమ్మెల్యేగా గుర్తించి పరిష్కరించేలా పని చేయాలి' అని పవన్‌కల్యాణ్ ఎమ్మెల్యేతో అన్నారు. కూటమి ధర్మాన్ని అనుసరిస్తూనే జనసేన పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గంలో విస్తృతం చేయాలని చెప్పారు. పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే బాలరాజు ఉప ముఖ్యమంత్రికి అందించారు. సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకల్లా దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని ఆయన ప్రతిజ్ఞచేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా కేంద్రం జగ్‌దల్పూర్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం జరిగిన బస్తర్ ఒలింపిక్ - 2025 క్రీడోత్సవ ముగింపు వేడుకలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. "ఆయుధం చేతబట్టిన నక్సలైట్లు నక్సలిజం పేరుతో సాధించింది ఏమీ లేదు. నక్సలిజం అనేది ఇటు సాయుధులకు ఉపయోగపడలేదు. అటు గిరిజనులకూ అక్కరకు రాలేదు. సాయుధ భద్రతాబలగాలకూ ఎలాంటి ప్రయోజనంలేని పనికిమాలిన పనిగా నక్సలిజం తయారైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటోతేదీలోపు దేశంలో నక్సలిజంను అంతం చేస్తాం. ఏడు జిల్లాల సమాహారంగా ఉన్న బస్తర్ రీజియన్‌ను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దుదాం.

## మార్చి 31కల్లా నక్సలిజాన్ని
# అంతమొందిస్తాం

మొదటి పేజి తరువాయి

ఇకనైనా సీపీఐ(మావోయిస్ట్) ఉద్యమకారులు ఆయుధాలు విడనాడి సమాజ ప్రధాన స్రవంతితో కలిసి నడవాలి. దారితప్పిన యువతను పునరావాస పథకం ద్వారా మళ్లీ గాడినపెడతాం. గౌరవప్రద జీవితం గడిపే అవకాశం కల్పిస్తాం. ఈ ప్రాంతంలో అభివృద్ధికి బాటలు పడాలంటే ఒక్క శాంతితోనే సాధ్యం. బస్తర్ ఒలింపిక్ - 2024 చూడ్డానికి వచ్చా. ఈసారి కూడా బస్తర్ ఒలింపిక్ - 2025 వీక్షించేందుకు విచ్చేశా. వచ్చే ఏడాది బస్తర్ ఒలింపిక్ - 2026 చూడ్డానికి వచ్చేటప్పటికి ఈ ప్రాంతంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోవడం ఖాయం. ఛత్తీస్‌గఢ్‌లో మాత్రమేకాదు యావత్ భారతావని నుంచి దానిని తరిమేస్తాం. 2026 మార్చి 31కల్లా దేశవ్యాప్తంగా ఎరుపు ఉగ్రవాదాన్ని నామరూపాల్లేకుండా చేయాలని ప్రధాని మోదీ ప్రభుత్వం సంకల్పించింది. ఇది త్వరలో సిద్ధించనుంది. నక్సలిజాన్ని రూపుమాపడమే మా పనికాదు. ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధే మా కర్తవ్యం. నక్సలిజం శకం ముగిసి నూతన అభివృద్ధి శకం త్వరలో ఆరంభమవుతుంది"అని అమిత్ వ్యాఖ్యానించారు.

మరో ఐదేళ్లలో అద్భుతాభివృద్ధి

"బస్తర్ రీజియన్‌లో కాంకేర్, కొండగావ్, బస్తర్, సుక్మా, బీజాపూర్, నారాయణ్‌పూర్, దంతేవాడ జిల్లాలున్నాయి. వెనుకబడిన ఈ 7 గిరిజన జిల్లాలను వచ్చే ఐదేళ్లలో అంటే 2030 డిసెంబర్‌కల్లా దేశంలోనే అత్యంత అభివృద్ధిబాటలో పయనించిన జిల్లాలుగా మార్చేస్తా. ఛత్తీస్‌గఢ్‌తోపాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు ఈ ఏడు జిల్లాల కోసం శతథా కృషిచేస్తాయి. అర్హులకు ఇళ్లతోపాటు తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వంటగ్యాస్ కనెక్షన్, ఐదు కేజీల ఉచిత రేషన్ బియ్యం, ప్రతి ఒక్క కుటుంబానికి ఏడాది రూ.5లక్షల దాకా ఉచితవైద్య సదుపాయం కల్పిస్తాం. ఏడు జిల్లాల మధ్య రహదారుల ద్వారా అనుసంధానతను పెంచుతాం. విద్యుత్ స్తంభాలు వేయించి అందరి ఇళ్లలో విద్యుత్ వెలుగుల్ని ప్రసరింపజేస్తాం"అని అన్నారు.

ప్రతి గ్రామాన్ని రోడ్లతో అనుసంధానిస్తాం

"ప్రతి ఒక్క గిరిజన గ్రామాన్ని రోడ్లతో అనుసంధానిస్తాం. ప్రతి ఐదు కిలోమీటర్ల పరిధిలో బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తెస్తాం. ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల పటిష్ట నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేస్తాం. అటవీ ఉత్పత్తులను శుద్ధిపరిచే కర్మాగారాలను సహకారసంఘాల సహకారంతో నెలకొల్పుతాం. ఇతర గిరిజన జిల్లాలతో పోలిస్తే అత్యధిక పాల ఉత్పత్తికేంద్రాలుగా ఈ ఏడు జిల్లాలను తీర్చిదిద్దుతాం. పాడి, కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించి ఇక్కడి రైతుల కుటుంబాదాయాన్ని రెట్టింపుచేస్తాం"అని అన్నారు.

## 100 ఎకరాల విస్తీర్ణంలో..
# టీటీడీ అతి భారీ ప్రాజెక్ట్

తిరుపతి: దేశంలోనే తొలిసారిగా ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దిశానిర్దేశం చేసే దివ్య వృక్షాల ప్రాజెక్టుకు టీటీడీ శ్రీకారం చుట్టింది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని చేపట్టనుంది. ప్రాచీన, ఆగమ శాస్త్రాలకు అనుగుణమైన దేవాలయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన ధ్వజస్తంభాల నిర్మాణానికి అవసరమైన దివ్య వృక్షాలను టీటీడీ స్వయంగా పెంచుతుంది. వాటిని పరిరక్షిస్తుంది. ధ్వజస్తంభాలు అవసరమైన ఆలయాలకు వాటిని వినియోగిస్తుంది. ఈ వివరాలను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ధ్వజస్తంభం కేవలం నిర్మాణాత్మక అంశం మాత్రమే కాదని, భక్తి, పవిత్రత, దైవ సన్నిధిని ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. ఆగమశాస్త్రాల ప్రకారం ధ్వజస్తంభం నిలువుగా పెరిగిన ఒకే చెట్టుకు చెందిన పవిత్ర వృక్ష కాండంతో తయారు చేయాలి. ఆ వృక్షాన్ని ఆధ్యాత్మిక, జ్యోతిష్య, విధి విధానాలకు అనుగుణంగా ఎంపిక చేసి, సంవత్సరాల తరబడి సంరక్షించి, ఆపై శాస్త్రోక్తంగా కైంకర్యాలు నిర్వహించిన అనంతరం వినియోగిస్తారు. ఆగమ సంప్రదాయాల ప్రకారం ధ్వజస్తంభాల తయారీలో సాధారణంగా టేకు, ఏగిశా/ ఇండియన్ కినో, టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను వినియోగిస్తారు. ఇవి బలంగా, దీర్ఘకాలికంగా నిలువుగా పెరిగే స్వభావం కలిగి ఉండటం వల్ల ధ్వజస్తంభం అవసరాలకు అనుకూలంగా ఉంటాయి. పరిపక్వత చెందిన తర్వాత ఆ వృక్షాన్ని శాస్త్రోక్తంగా పూజించి, ఆపై ధ్వజస్తంభంగా రూపకల్పన చేస్తారు. అనంతరం దానిని కవచంతో కప్పి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం వంటి అత్యంత పవిత్ర ఆలయాల్లో అలంకరిస్తారు. రాజగోపురం, గర్భగుడి విమానం మధ్య పవిత్ర ప్రదేశంలో ప్రతిష్ఠించే ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఆవిష్కరిస్తారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని ప్రకటించే ఈ ధ్వజారోహణం సమస్త లోకాల్లోని దేవతలను ఆహ్వానించే శుభ సూచకంగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా 60కి పైగా ఆలయాలను నిర్వహిస్తున్న టీటీడీ, భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాలను ఆగమ నియమాలకు అనుగుణంగా నిర్మించే బాధ్యతను దృష్టిలో ఉంచుకుని, ఈ దివ్య వృక్షాల ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దివ్య వృక్షాల ప్రాజెక్టు కోసం కేటాయించాలని టీటీడీ బోర్డు ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు అమలుతో, ధ్వజస్తంభాల కోసం అవసరమైన దివ్య వృక్షాలను స్వయంగా పెంచే తొలి దేవాలయ సంస్థగా టీటీడీ దేశంలో చరిత్ర సృష్టించనుంది. దీని ద్వారా ఆగమ శుద్ధి, ఆధ్యాత్మిక పవిత్రత, పర్యావరణ బాధ్యత, సంస్థాగత స్వావలంబనను తరతరాలకు కొనసాగించగలుగుతామని టీటీడీ స్పష్టం చేసింది.

# 21న బ్లూబర్డ్-6 ప్రయోగం

'బాహుబలి' రాకెట్ ద్వారా అమెరికా ఉపగ్రహాన్ని ప్రయోగించనున్న ఇస్రో

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో కీలకమైన వాణిజ్య ప్రయోగానికి సిద్ధమవుతోంది. అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన బ్లూబర్డ్-6 అనే కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఈనెల 21న ప్రయోగించబోతోంది. ఇస్రో రూపొందించిన బాహుబలి (ఎల్‌వీఎం3-ఎం6) రాకెట్ ద్వారా దీనిని నిర్వహించనుంది. అక్టోబర్ 19వ తేదీనే అమెరికా నుంచి ఈ ఉపగ్రహం షార్‌కు చేరుకుంది. ఈ ప్రయోగాన్ని గత నెలలో నిర్వహించాల్సి ఉండగా.. వాయిదాలు పడుతూ వచ్చింది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థ ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. గతంలో పంపిన బ్లూబర్డ్ ఉపగ్రహాల కన్నా.. 10 రెట్ల అధిక డేటా సామర్థ్యంతో పని చేసేలా దీనిని రూపొందించినట్లు ఆ సంస్థ తెలిపింది. ఇస్రో వాణిజ్య విభాగ సంస్థ అయిన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని పర్యవేక్షిస్తోంది. అంతరిక్ష రంగంలో భారత్, అమెరికాల మధ్య ఇది రెండో అతిపెద్ద సహకారం. జూలైలో ఇస్రో, నాసా సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహాన్ని.. ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. కాగా, ఈ నెల 31న పీఎస్‌ఎల్‌వీ సీ62 ప్రయోగాన్ని నిర్వహించేందుకు కూడా ఇస్రో చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. పది రోజుల వ్యవధిలో రెండు ప్రయోగాలు నిర్వహించడం ఇస్రో చరిత్రలో మరో మైలురాయిగా నిలవనుంది.

## పంచాయతీ ఎన్నికల్లో
# బీఆర్ఎస్ ప్రభంజనం : మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ : పంచాయతీ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ ప్రభంజనం స్పష్టంగా కనిపించిందని మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్రంలో నలభై శాతం సర్పంచ్ స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకుందని వెల్లడించారు. జడ్చర్ల నియోజకవర్గం నవాబ్ పేట మండల కేంద్రంలో నూతనంగా విజయ సాధించిన బీఆర్ఎస్ సర్పంచులను సోమవారం సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో లేకపోయినా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించారు. వెల్లడించారు. ఓడిపోయిన వారు అధైర్యపడొద్దని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. పార్టీ కష్టకాలంలో పోరాడి విజయం సాధించిన వారికి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేపట్టిన అభివృద్ధి పనులు మాత్రమే కనిపిస్తున్నాయని వివరించారు.కాంగ్రెస్ రెండేళ్లలో గ్రామాలకు చేసిందేమీ లేదన్నారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో విజయం సాధించడం ప్రభుత్వం పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా జడ్చర్ల నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ సత్తా చాటిందన్నారు. మొదటి విడతలో అధికార పార్టీ కంటే ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కి నిరంతరం కృషి చేయాలని నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు పిలుపునిచ్చారు.

# ఏపీ రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు గుడ్ న్యూస్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని భూమిలేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వం నిలిపివేసిన పింఛన్ల పథకాన్ని పునరుద్ధరించాలని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) నిర్ణయించింది. ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దీని ద్వారా 4,929 మంది పేదలకు నెలకు రూ.5 వేల చొప్పున పింఛను అందనుంది. రాజధాని కోసం భూసమీకరణ జరిగినప్పుడు, భూమి లేక ఉపాధి కోల్పోయిన పేదల కోసం ప్రభుత్వం ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించింది. అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు నిలిపివేయడంతో పాటు ఈ పింఛన్లను కూడా రద్దు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో, అమరావతి అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలోనే పింఛన్లను పునరుద్ధరించాలని సీఆర్‌డీఏ నిర్ణయించింది. ఈ విషయంపై సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్ల కోసం త్వరలోనే దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో గానీ, గ్రామసభల ద్వారా గానీ పేదలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ నిర్ణయంతో రాజధాని ప్రాంతంలోని వేలాది పేద కుటుంబాలకు ఆర్థికంగా ఊరట లభించనుంది.

# రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతం

అమరావతి: రాష్ట్ర, దేశ రాజకీయాల్లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ముద్ర శాశ్వతమైనదని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ జీవితంలోని చారిత్రక ఘట్టమైన '1984 ఆగస్టు ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం'పై విక్రమ్ పూల రచించిన 'సజీవ చరిత్ర' పుస్తకం ఆడియో వెర్షన్ ను ఆమె ఆవిష్కరించారు. జయప్రద ఫౌండేషన్, టీడీ జనార్దన్ నేతృత్వంలోని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సంయుక్తంగా శనివారం హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పురందేశ్వరి మాట్లాడుతూ, 1984 నాటి పరిరక్షణోద్యమం కేవలం ఎన్టీఆర్ జీవితంలోనే కాక, దేశ రాజకీయాల్లోనూ ఒక కీలక మలుపు అని అభివర్ణించారు. ఆనాడు పార్టీ ఫిరాయింపులు, ప్రభుత్వాలను కూల్చే అనైతిక చర్యలు సర్వసాధారణంగా ఉండేవని, కానీ ఎన్టీఆర్ చేసిన పోరాటం వల్లే దేశంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం (1985 నాటి 52వ రాజ్యాంగ సవరణ) అమల్లోకి వచ్చిందని గుర్తుచేశారు.

# తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారు

హైదరాబాద్: అధికారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికలకు తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మెదక్ జిల్లాలోని పాపన్నపేట, ఘనపూర్ మండలాల్లో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన 26 మంది నూతన సర్పంచులు ఈరోజు హరీశ్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్ రావు వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబ్బు సంచులతో ప్రలోభపెట్టాలని చూసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని అన్నారు. నామినేషన్ల దశ నుంచే బీఆర్ఎస్ మద్దతుదారు అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఏకగ్రీవాల పేరుతో బెదిరించినప్పటికీ తమ కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాను వదలలేదని, ఈ గెలుపు బీఆర్ఎస్ కార్యకర్తల మనోధైర్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. పైగా కేసీఆర్ ఇస్తున్న పథకాలకు కోతలు పెట్టారని, ఈ మోసాన్ని ప్రజలందరూ గమనించారని వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారని అన్నారు. ముఖ్యంగా గిరిజన తండాల్లో మన అభ్యర్థులు, గిరిజన బిడ్డలు సర్పంచులుగా గెలవడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోసం, బీఆర్ఎస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మెజారిటీ స్థానాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే గెలిచారని అన్నారు. ప్రభుత్వం సహకరించకపోయినప్పటికీ బీఆర్ఎస్ మద్దతుదారులు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలబడి కొట్లాడి సాధించుకుందామని అన్నారు.

# అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు.. ఇద్దరి మృతి

అమెరికా: అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. రోడ్ ఐలాండ్ రాష్ట్రంలోని ప్రఖ్యాత బ్రౌన్ యూనివర్సిటీ క్యాంపస్‌లో శనివారం జరిగిన కాల్పుల్లో ఇద్దరు మరణించగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. యూనివర్సిటీలో ఫైనల్ పరీక్షలు జరుగుతున్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నిందితుడి కోసం పోలీసులు క్యాంపస్ వ్యాప్తంగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ప్రొవిడెన్స్ మేయర్ బ్రెట్ స్మైలీ ఈ ఘటనను ధ్రువీకరించారు. నల్లటి దుస్తులు ధరించిన ఓ వ్యక్తి ఈ కాల్పులకు పాల్పడి, ఇంజినీరింగ్ భవనం నుంచి పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అధికారులు సురక్షితమని ప్రకటించే వరకు బయటకు రావద్దని మేయర్ విజ్ఞప్తి చేశారు. నిందితుడిని పట్టుకునేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. ఘటన జరిగిన వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు యూనివర్సిటీ అధికారులు తొలుత ప్రకటించినా, ఆ తర్వాత ఆ సమాచారాన్ని సరిదిద్దారు. నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోందని స్పష్టం చేశారు. తొలుత అదుపులోకి తీసుకున్న వ్యక్తికి ఈ ఘటనతో సంబంధం లేదని తేలినట్లు మేయర్ స్మైలీ పేర్కొన్నారు. ఈ దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఘటన గురించి అధికారులు తనకు వివరించారని, బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా విచారం వ్యక్తం చేస్తూ, దర్యాప్తులో ఎఫ్‌బీఐ సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం క్యాంపస్‌ను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు: డీకే శివకుమార్

కర్ణాటక: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి కలకలం రేపింది. తన మద్దతుదారుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. ఇక్బాల్ హుస్సేన్ మాటలను ఎవరూ నమ్మవద్దని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం వ్యాఖ్యానించారు. అంతకుముందు, ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, జనవరి 6న డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. "6, 9 తేదీలు డీకేకు అదృష్ట సంఖ్యలు. ఆయనకు అవకాశం ఇవ్వాలన్న డిమాండ్‌పై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తోంది. పార్టీ నిర్ణయానికి మేమంతా కట్టుబడి ఉంటాం" అని ఆయన పేర్కొన్నారు. ఇక్బాల్ వ్యాఖ్యలకు మరో ఎమ్మెల్యే శివగంగ బసవరాజ్ కూడా మద్దతు పలికారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ.. నాయకత్వ మార్పు విషయంలో పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నాయకత్వ మార్పుపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ నాయకత్వం పలుమార్లు హెచ్చరించినప్పటికీ, నేతలు వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. కాగా, తన బలాన్ని ప్రదర్శించేందుకు విందు సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్న ప్రచారాన్ని కూడా డీకే శివకుమార్ కొట్టిపారేశారు. తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని, పార్టీలో ముఖ్యమంత్రితో సహా 140 మంది ఎమ్మెల్యేలు ఒకే గ్రూప్ అని ఆయన స్పష్టం చేశారు.

# ఏఐని దుర్వినియోగం చేయడం మంచిది కాదు

హైదరాబాద్: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆశించిన మేరకు రాకపోయినప్పటికీ దేశంలో ప్రతిపక్ష పార్టీల ఐక్యతకు ఎలాంటి భంగం వాటిల్లలేదని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఇండియా కూటమి కొనసాగుతుందని, కూటమి పక్షాన అన్ని పార్టీలను కలుపుకొని వెళ్లే ప్రయత్నం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విజన్ ఇండియా చర్చాగోష్ఠిలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన ఆయన శనివారం తాజ్‌కృష్ణ హోటల్‌లో విలేకరులతో మాట్లాడుతూ, బీజేపీ దేశంలో విభజన రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో పాగా వేయాలన్న ఏకైక ఆకాంక్షతో ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్)ను ఉపయోగించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. యూపీలో ఉన్న 25 కోట్ల ఓట్లలో మూడు కోట్లను తొలగించాలని చూస్తోందని, ఆ పార్టీ ఎక్కువగా ఓడిపోయే స్థానాల్లోనే ఈ ఓటర్ల తొలగింపు జరుగుతోందని ఆరోపించారు. గతంలో ఎప్పుడూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనని కంపెనీకి ఓటర్ల తొలగింపు కోసం ఉద్దేశించిన మ్యాపింగ్ యాప్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారని విమర్శించారు. బూత్‌స్థాయి అధికారులకు ఎలాంటి శిక్షణ ఇవ్వలేదని, వారి చేతిలో సాంకేతికత కూడా లేదని చెప్పారు. ఎన్నికల కమిషన్ కూడా తన బాధ్యతలను సరిగా నిర్వర్తించడం లేదని, ఈసీ అంటే ఓట్లు తొలగించడం కాదని, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించడమని అన్నారు. ఓటరు కార్డులు నకిలీవి తయారు చేయడానికి వీల్లేకుండా పటిష్ట కార్డులు అమల్లోకి తీసుకురావాలని కోరారు. తెలంగాణలో ఉన్న పార్టీల్లో బీఆర్ఎస్ తమకు పాత మిత్రుడని చెప్పారు. అంతకుముందు విజన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐ సమ్మిట్ (చర్చాగోష్ఠి)లో అఖిలేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాజీవనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై తన అభిప్రాయాలను వెలిబుచ్చారు. అందరికీ మంచి చేసేదే నిజమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని చెప్పారు. ఏఐని దుర్వినియోగం చేయడం మంచిది కాదని, అది సమాజంపై దుష్ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. సైబర్ నేరాలు, పాస్‌వర్డ్‌ల చోరీ తదితర అక్రమాలన్నీ ఏఐతోనే సాధ్యమవుతాయని, ఈ ఏఐని సమగ్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అఖిలేశ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటయినా ఆశ్చర్యం లేదని అఖిలేశ్ అభిప్రాయపడ్డారు. ఏఐని ఉపయోగించి వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# బెంగాల్‌లో టీఎంసీ-బీజేపీ మధ్య రాజకీయ దుమారం

హైదరాబాద్: ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి కోల్‌కతా పర్యటన తీవ్ర గందరగోళానికి దారితీసింది. ఇది ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీ మధ్య పెద్ద రాజకీయ దుమారానికి కారణమైంది. సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకుల వైఫల్యం కారణంగా మెస్సి కేవలం 10 నిమిషాల్లోనే వేదిక వీడారు. దీంతో టికెట్ల కోసం వేల రూపాయలు ఖర్చు చేసిన అభిమానులు ఆగ్రహంతో స్టేడియంలో విధ్వంసానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇది బెంగాల్ క్రీడా సంస్కృతికి అవమానమని, మమతా బెనర్జీ ప్రభుత్వం మొసలి కన్నీళ్లు కారుస్తోందని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ విమర్శించారు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్, మరో మంత్రి సుజిత్ బోస్‌లను వెంటనే పదవి నుంచి తొలగించాలని, ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని ప్రతిపక్ష నేత సువేందు అధికారి డిమాండ్ చేశారు. టికెట్ల కుంభకోణం జరిగిందని, సామాన్య అభిమానులు నష్టపోయారని బీజేపీ ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను తృణమూల్ కాంగ్రెస్ ఖండించింది. ఈ కార్యక్రమాన్ని ఓ ప్రైవేట్ ఏజెన్సీ నిర్వహించిందని, ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. స్టేడియంలో 'జై శ్రీరామ్' నినాదాలు, కాషాయ జెండాలు కనిపించాయని, ఇది ముందస్తు ప్రణాళికతో జరిగిన కుట్ర కావచ్చని టీఎంసీ నేతలు ఆరోపించారు. ఈ గందరగోళానికి సంబంధించి ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తాను పోలీసులు అరెస్ట్ చేశారు. కోల్‌కతా పర్యటనను అర్ధాంతరంగా ముగించుకున్న మెస్సి, హైదరాబాద్ చేరుకున్నారు.

Yuvatharam News
యువతరం న్యూస్
The Voice of youth
మంగళవారం-16-12-2025

# పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 15యువతరం న్యూస్: పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని,పెండింగు లేకుండా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ క్రిష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై వెంటనే చర్యలు తీసుకొని, పరిష్కరించాలన్నారు. డివిజను, మండల స్థాయిలో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, రశీదు అందించాలని తెలిపారు. అదికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని, అర్జీలకు పరిష్కారం చూపడమేకాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐ.వి.ఆర్.ఎస్. లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం



ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖపట్నం జిల్లాలో కోటి సంతకాల సేకరణ%-%ప్రజా ఉద్యమం కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి సేకరించిన సంతకాల వినతి పత్రాలను జిల్లా కేంద్రం నుంచి ప్రత్యేక వాహనం ద్వారా తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించే కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షుడు కె.కె. రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద నుంచి మద్దిలపాలెం జంక్షన్ తెలుగు తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైద్య విద్యను ప్రజలకు దూరం చేసే ప్రైవేటీకరణ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రీజనల్ కో%-%ఆర్డినేటర్ కురసాల కన్నబాబు పాల్గొన్నారు. పార్లమెంట్ పరిశీలకుడు కదిరి బాబురావు, సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ల విజయప్రసాద్, తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, ఎమ్మెల్సీలు పండుల రవీంద్రబాబు, వరుదు కల్యాణి, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్యతో పాటు రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిదేనని, ఈ ఉద్యమం ద్వారా ప్రజా స్వరం ప్రభుత్వానికి చేరుతుందని నాయకులు తెలిపారు.

## కోటి సంతకాల ఉద్యమానికి 49వ వార్డు మద్దతు బైక్ ర్యాలీతో శక్తివంతమైన స్వరం



ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి తరలించే సంతకాల ప్రతుల వాహన ర్యాలీకి మద్దతుగా 49వ వార్డులో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కా. రాజు నాయకత్వంలో సాగుతున్న ఈ ఉద్యమానికి మద్దతుగా 49వ వార్డు కార్పొరేటర్, జి.వి.ఎం.సి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లు శంకర రావు నేతృత్వంలో సుమారు 150 మంది నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. వార్డులోని పి.ఆర్. గార్డెన్స్ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ, జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం మీదుగా సాగి మద్దిలపాలెం తెలుగు తల్లి విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అయినింటి రవికుమార్, వార్డు పరిశీలకుడు బగాది విజయ్‌తో పాటు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, పార్లమెంటు, నగర, నియోజకవర్గ, వార్డు కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, సభ్యులు, వార్డు గ్రామ పెద్దలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కోటి సంతకాల ఉద్యమం ప్రజాస్వామ్యబద్ధమైన హక్కుల కోసం సాగుతున్న పోరాటమని, ప్రజల స్వరాన్ని ప్రభుత్వానికి చేరవేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

# విశాఖలో వైసీపీ భారీ ర్యాలీ

### ర్యాలీకి తరలివచ్చిన 41వ వార్డు కార్యకర్తలు, నాయకులు
### మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైసీపీ ఉద్యమానికి ప్రజా మద్దతు
### తక్షణమే కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసు కోవాలని డిమాండ్
### 41వ వార్డు కార్పొరేటర్ పూర్ణిమ శ్రీధర్



ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: విశాఖలో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యం లో భారీ ర్యాలీ నిర్వహించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంత కాల కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సీపీ చేపట్టిన ర్యాలీలో భారీగా 41వ వార్డు కార్పొరేటర్ పూర్ణిమ,వార్డు అధ్యక్షులు శ్రీధర్ ఆద్వర్యంలో భారీగా కార్యకర్త లు,నాయకులు తరలివచ్చారు. జీవిఎంసీ నుంచి మద్దిలపాలేం తెలుగుతల్లి విగ్రహం వరకూ ర్యాలీ కొనసాగింది.ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సేకరించిన కోటి సంతకాల ప్రతుల బాక్సులను పార్టీ సెంట్రల్ కార్యా లయానికి తరలించారు.ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని,తమ ప్రభుత్వ హయాంలో సాదించిన అభివృద్దిని కూటమి ప్రభుత్వ క్రెడిట్ లో వేసు కుంటున్నారని ఎద్దేవ చేశారు. ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వైజాగ్ వి.ఐ.పి రోడ్‌లో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 38వ షోరూమ్ ఘన ప్రారంభం



ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తరిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తన 38వ షోరూమ్‌ను డిసెంబర్ 15న వైజాగ్ రామా టాకీస్ సమీపంలోని వీఐపీ రోడ్‌లో ఘనంగా ప్రారంభించింది. క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పర్వదినాల నేపథ్యంలో వినియోగదారులకు వినూత్నమైన ఫ్యాషన్ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ, సరికొత్త షాపింగ్ అనుభూతిని అందించే లక్ష్యంతో ఈ నూతన షోరూమ్‌ను ప్రారంభించారు. సుప్రసిద్ధ సినీ నటి కీర్తి సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్‌ను మంగళప్రదంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైవిధ్యభరితమైన కలెక్షన్లతో పండుగ వాతావరణాన్ని ముందుగానే ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్లు వైజాగ్‌లోని షాపింగ్ ప్రియులకు హృదయపూర్వక స్వాగతం పలికారు. కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులకు తగినట్లుగా నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ అత్యుత్తమ షాపింగ్ అనుభూతిని కల్పిస్తామని వారు తెలిపారు. సంస్థ చైర్పర్సన్, హోల్%-%టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ షోరూమ్ ద్వారా సంస్థ 38వ మైలురాయిని చేరుకోవడం ఆనందకరమని, వైజాగ్ వినియోగదారుల అభిరుచులను ప్రతిబింబించే విస్తృత వెరైటీలను అందించగలమని చెప్పారు. మేనేజింగ్ డైరెక్టర్ సీర్ణ రాజమౌళి రాబోయే పండుగలకు మరింత శోభనిచ్చే ప్రత్యేక షాపింగ్ అనుభూతిని ఈ నూతన షోరూమ్ తప్పకుండా అందిస్తుందని తెలిపారు. హోల్-టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు మాట్లాడుతూ, క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలకు అనువైన అన్ని రకాల కలెక్షన్లు షోరూమ్‌లో సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వైజాగ్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో సంప్రదాయానికి తోడు ఆధునిక ఫ్యాషన్‌ను మేళవిస్తూ పండుగ చీరెలు, పట్టు వెరైటీలు, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఎత్నిక్ వేర్, ఇండో-వెస్ట్రన్ కేటగిరీలు కుటుంబంలోని అన్ని తరాల వారినీ ఆకట్టుకుంటున్నాయి. వైజాగ్ విఐపి రోడ్‌లో ప్రారంభమైన ఈ నూతన షోరూమ్ నగర షాపింగ్ అనుభవానికి కొత్త మైలురాయిగా నిలుస్తుందని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ పండుగ సీజన్‌ను సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నూతన స్టోర్‌తో ప్రారంభించాలని వైజాగ్ ప్రజలను వారు ఆహ్వానించారు.

## కోటి సంతకాలు ప్రతులు భారీ ర్యాలీ తో కేంద్ర కార్యాలయంనకు తరలింపులో సిరమ్మ

### పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కోటి సంతకాలు తరలింపు
### తన తండ్రి చిన్న శ్రీను ఆదేశాలు మేరకు కోటి సంతకాలు ప్రతులు భారీ ర్యాలీలో సిరమ్మ



ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: సోమవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయద్దు అని విశాఖ జిల్లాలో అన్ని నియోజకవర్గాల ప్రజల నుండి సేకరించిన సంతకాల వినతి పత్రాలను ఉత్తరాంధ్ర వైసీపీరీజినల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ కదిరి బాబూ రావు , విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు , దక్షిణ నియోజకవర్గం సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్, వెస్ట్ నియోజకవర్గం మల్ల విజయ ప్రసాద్, తూర్పు నియోజకవర్గం వర్గం మొల్లి అప్పారావు, గాజువాక నియోజకవర్గం తిప్పల దేవన్ రెడ్డి, భీమిలి నియోజకవర్గం నుంచి చిన్న శ్రీను ఆదేశాలు మేరకు సిరమ్మ, ఎం ఎల్ సి వరుదు కల్యాణ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంకు పంపించే కార్యక్రమంలో విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు ఆదేశాలు మేరకు తనకుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పర్యవేక్షణలో సోమవారం ఉదయం 10:00 గంటలకు భీమిలి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని జివిఎంసి ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం నుండి మొత్తం 6 నియోజక వర్గాలు తో ప్రారంభమైన ఈ ర్యాలీ మద్దిలపాలెంలోని తెలుగు తల్లి విగ్రహం వరకూ కొనసాగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషం అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పి పి పి విధానం సరియైనది కాదని ప్రజలు ఈ సంతకాలుతో రుజువు చేశారన్నారు. పార్టీ కార్యకర్తలు ఈ కార్య క్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండుల రవీంద్రబాబు, మాజీ శాసన సభ్యులు , తైనాల విజయ కుమార్ ,చింతలపూడి వెంకట రామయ్య,డిప్యూటీ మేయర్ కటు మూరి సతీష్,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు (ఎస్ ఇ సి) గొలగాని హరి వెంకట కుమారి - శ్రీనివాస (మాజీ మేయర్, జివిఎంసి), జియాన్ శ్రీధర్ రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, వార్డు,మండల,గ్రామ స్థాయి నేతలు పదవుల్లో ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు ,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకులు,అభిమానులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 41వ వార్డులో రూ.2.63 కోట్ల అభివృద్ధి పనులుకార్పొరేటర్ పూర్ణిమ శ్రీధర్ దంపతుల కృషితో వేగం



ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: విశాఖ నగరం 5వ జోన్ పరిధిలోని 41వ వార్డులో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ%-%శ్రీధర్ దంపతుల నిరంతర కృషి ఫలితంగా సుమారు రూ.2 కోట్ల 63 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం జ్ఞానాపురం ప్రాంతంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌లతో కలిసి ఈ కార్యక్రమాలు చేపట్టారు. జీవీఎంసీ నిధులతో హిందూ స్మశాన వాటిక వద్ద రక్షణ గోడ, సీసీ కాలువలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.185.08 లక్షలు, కొండవీటి గడ్డ వీధి, పోస్ట్ ఆఫీస్ పరిసర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి రూ.78.81 లక్షలతో పనులు ప్రారంభించారు. అలాగే జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో రూ.24.85 లక్షలతో నిర్మించిన జీవీఎంసీ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలోని ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు ప్రతిపాదించడంలో కార్పొరేటర్ పూర్ణిమ కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దక్షిణ నియోజకవర్గంలోని దాదాపు అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. త్వరలో ఎండోమెంట్‌కు సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనతా బజార్, నెహ్రూ బజార్, పూర్ణ మార్కెట్, ఎస్-ఎల్ కెనాల్ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న మేయర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, కార్యదర్శులు, 41వ వార్డు కూటమి అధ్యక్షులు అంతోని శేఖర్, మధు, సంజీవరావు, కూటమి నేతలు సునీత, గవర రమణ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా 41వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనుల వెనుక కార్పొరేటర్ పూర్ణిమ%-%శ్రీధర్ దంపతుల చొరవ, సమన్వయం కీలకంగా నిలుస్తోందని స్థానికులు పేర్కొన్నారు.

# వైసీపీ పాలనలో రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు








### రెవిన్యూ మంత్రి అన్నగాని సత్యప్రసాద్
### టిడిపి హయాంలో ప్రారంభించిన టిడ్కో ఇళ్లను అన్నిటిని 2026 జూన్ నాటికి పూర్తి చేస్తాం
### మంత్రి పార్థసారథి

రేపల్లె డిసెంబర్ 15 యువతరం న్యూస్: గత వైసీపీ పాలనలో రెవెన్యూ వ్యవస్థను సర్వనాశనం చేశారని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దుయ్యబట్టారు. రేపల్లె రూరల్ మండలం రాజుకాల్వ వద్ద బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి పెనుమూడి నుండి లంకెవానిదిబ్బ వరకు రూ.10.20కోట్లతో నూతనంగా నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డుకు అనగాని సత్యప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గత పాలకులు చేసిన పాపాలను కడుగుతున్నామని అన్నారు. అప్పట్లో అధ్వాన్నంగా ఉన్న గుంతల రహదారులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెనుమూడి పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే స్పందించి పెనుమూడి నుండి లంకెవానిదిబ్బ వరకు బీటీ రోడ్డు మంజూరు చేసి అవసరమైన నిధులు మంజూరు చేయించారని తెలిపారు. అందుకు సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు రోడ్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అనగాని పేర్కొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన ఇళ్ల నిర్మాణాలను ఆపి జగన్మోహన్ రెడ్డి లబ్ధిదారుల పొట్ట కొట్టాడని విమర్శించారు. 2014 - 19 సంవత్సరాల్లో పేదలకు ఎనిమిది లక్షల గృహాలు నిర్మించి ఇచ్చామన్నారు. ప్రస్తుతం రెండు మూడు సంవత్సరాలలో మరో 8, 9 లక్షల ఇల్లు నిర్మించి ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో మంజూరు చేసిన ఇల్లను కూడా తమ ప్రభుత్వం పూర్తి చేస్తున్నదని తెలిపారు. ఇల్ల నిర్మాణంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. ఎస్టిలకు విఆర్ఓ సంస్థ గృహాలు నిర్మించడం అభినందనీయమన్నారు. దీనికి పూర్వం అమర దేవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎయిడెడ్ పోస్టుల భర్తీ లో జరిగిన అక్రమాలపై మంత్రి నారా లోకేష్ స్పందించాలి

### కోట్ల రూ. లల్లో అవినీతి, అక్రమాలు, ఆర్జెడి శామ్యూల్ పాత్రే కీలకం...
### ధనర్జనే ధ్యేయంగా పాఠశాల ఆర్జెడి శామ్యూల్...
### ఆయన అవినీతిని ప్రశ్నించ్చినందుకే విద్యార్థి నాయకుల పై అక్రమ కేసులు...
### విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల, రాజకీయ పార్టీ ల వేదిక...




కడప ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: జిల్లా వ్యాప్తంగా 2024-2025 విద్యా సంవత్సరం లో జరిగిన ఎయిడెడ్ పాఠశాల లో జరిగిన ఉపాధ్యాయ పోస్టుల భర్తీ లో కోట్ల రూపాయలు అవినీతి, అక్రమాలు జరిగాయని ఆర్జెడి శామ్యూల్ పాత్రే కీలకమని దీనిపై మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యస్. ఏ. సత్తార్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా అధ్యక్షులు బి. ఓబయ్య, గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్ కారు ఆంజనేయులు, బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, మహాజనరాజ్యం పార్టీ అధ్యక్షులు సంగటి మనోహర్, అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సి ఆర్ వి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఐక్యవేదిక కన్వీనర్ సల్లావుద్దీన్,ఏపీ ఎమ్మార్పీఎస్ (మందకృష్ణ వర్గం ) జిల్లా అధ్యక్షులు మాతయ్య, విద్యార్థి యువజన ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ఆర్. యన్. రాజా, యువజన కాంగ్రెస్ ఆర్టిఐ రాష్ట్ర చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నంది మండల వెంకటసుబ్బయ్య,లోక్సత్తా పార్టీ అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి గోపి, ఎస్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేష్, ఏఐఎస్ఎ జిల్లా కో కన్వీనర్ దినేష్,ఆర్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి సాయి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఏ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య, యన్ యన్ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసన్న, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ గంజికుంట నాగరాజు, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య, ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పుల్లయ్య లు డిమాండ్ చేశారు. సోమవారం కడప కలెక్టరేట్ వద్ద విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల, రాజకీయ పార్టీ ల వేదిక ఆధ్వర్యంలో భారీ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కడప జిల్లాలో 2024-2025 విద్యా సం.నకు సంభందించి చాలా ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తి జరిగాయన్నారు. వీటిలో అన్ని పోస్టులు కూడా ఆర్జెడి శామ్యూల్ దగ్గరుండి భర్తి చేయించదన్నారు. ఒక్కో పోస్టు 25 లక్షల రూపాయలకు అమ్ముకున్నారనేది భాహిరంగం అన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించకుండా, నకిలీ ధ్రువపత్రాలతో, ఇస్తారాజ్యాంగా అమ్ముకున్నరన్నారు. సరైన అర్హతలు లేకున్నా కూడా ఎవరు 25 లక్షలు డబ్బులు ఇస్తే వారికి ఉద్యోగం అంటూ వేలం వేసారన్నారు.ఇప్పుడు వున్న పాఠశాల ఆర్జెడి శామ్యూల్ ఈ తంతు అంత నడిపారు. ఇంత అక్రమాలు జరగడం అన్యాయం అంటూ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడితే ఈ కుంభకోణం బయటకు వస్తుందని అక్రమ కేసులు పెట్టాయన్నారు. ఈ కుంభకోణం పైన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విచారణ జరపాలన్నారు, అదేవిధంగా ఇందులో కీలక పాత్ర వున్నా పాఠశాల ఆర్జెడి శామ్యూల్ పైన విచారణ జరిపి చర్యలు తీసుకొని, విద్యార్థి నాయకుల పైన పెట్టిన అక్రమ కేసులను భేషరతుగా వెనక్కు తీసుకోవాలని కోరారు.

# బావుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి

## నగరపాలక అధికారులకు మంత్రి టీజీ భరత్ ఆదేశం

### జొహరపురం శివార్లలోని మూడు బావుల పరిశీలన



కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: నగరంలోని జొహరపురం శివార్లలో ఉన్న మూడు పురాతన బావులను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేలా సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం జొహరపురం సమీపంలోని తప్పెటగేరి బావి, చెన్నకేశవ ఆలయం వద్ద ఉన్న బావి, నర్సప్ప బావులను మంత్రి నగరపాలక సంస్థ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. సంప్రదాయ జల వనరుల సంరక్షణతో పాటు నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా ఈ బావులను అభివృద్ధి చేయాలని మంత్రి సూచించారు. బావుల ప్రస్తుత పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం, చుట్టుపక్కల పరిసరాలు, ప్రజలకు చేరువయ్యే అవకాశం వంటి అంశాలను మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ బావులకు చారిత్రక ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తే నగరానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. బావుల అభివృద్ధిలో భాగంగా శుభ్రత, భద్రత, సౌందర్యాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచాలని మంత్రి సూచించారు. బావుల లోపలి మట్టిచెత్త, పిచ్చి మొక్కలు తొలగించడం, నీటి నిల్వ సామర్థ్యం పెంచడం, రక్షణ గోడలు, సురక్షిత ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే పచ్చదనం పెంచేలా ల్యాండ్‌స్కేపింగ్, వాకింగ్ ట్రాక్‌లు, కూర్చునే సదుపాయాలు, సమాచార బోర్డులు ఏర్పాటు చేసి కుటుంబాలతో కలిసి సందర్శించేలా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నగరంలో ఏ.క్యాంపు నుంచి కిమ్స్ ఆసుపత్రి వరకు ఉన్న విభాగినిని అభివృద్ధి చేసి సుందరీకరించాలని మంత్రి సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రెయినేజీ వ్యవస్థను పటిష్టం చేస్తూనే, పరిసర ప్రాంతాలు ఆకర్షణీయంగా కనిపించేలా శాశ్వత అభివృద్ధి చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగర అభివృద్ధి అనేది మౌలిక వసతులతో పాటు పర్యాటక అవకాశాలను పెంచే విధంగా ఉండాలన్నారు. సంప్రదాయ బావులను పర్యాటక కేంద్రాలుగా మార్చడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కలిగే ప్రదేశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఉన్న సంప్రదాయ జల వనరులను పరిరక్షిస్తూ ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. జొహరపురం శివార్లలోని మూడు బావులను పర్యాటక ఆకర్షణలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన సాంకేతిక అంశాలు, వ్యయ అంచనాలతో కూడిన సమగ్ర ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేస్తామని తెలిపారు. మంత్రి సూచనల మేరకు భద్రత, సౌందర్యం, ప్రజలకు ఉపయోగకరత అనే మూడు అంశాలను కేంద్రంగా చేసుకుని పనులు చేపడతామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్, డిఈఈ క్రిష్ణలత, ఏఈ జనార్ధన్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## అంగన్వాడి టీచర్ లకు సెల్ ఫోన్ ల పంపిణీ

## కార్యక్రమం లో జిల్లా కలెక్టరు డాక్టర్ ఏ.సిరి



కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అందించిన శ్యాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. జిల్లా లో ఉన్న అంగన్వాడీ టీచర్ లు 1886 మందికి, సూపర్వైజర్ లు 73 మందికి, బ్లాక్ లెవెల్ లో 9 మంది కోఆర్డినేటర్ లకు కలెక్టర్ శాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పోషణ, ఆరోగ్యం మెరుగుపడే విధంగా పనిచేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కిచెన్ గార్డెన్ తయారు చేసి, ఆకు కూరలు పండించి, పిల్లలకు ఇచ్చే భోజనం తయారుచేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం గల పిల్లలను ఏవిధంగా గుర్తిస్తారు? వారి ఆరోగ్యం కొరకు ఏం చర్యలు తీసుకుంటున్నారు అని ప్రశ్నించారు. పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలన్నారు.. పిల్లలు పరిశుభ్రం గా ఉండాలని, వారి ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎత్తులు , బరువులను పరిశీలించి, సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి విజయ మాట్లాడుతూ... జిల్లాలో 1978 మందికి శాంసంగ్ 5జి ఫోన్ లను ప్రభుత్వం అందించిందని, ఫోన్ లలో ఉన్న యాప్ లపై, ప్రతిరోజు వారు చేయవలసిన కార్యకలాపాలపై కూడా పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పి.డి. విజయ, సి.డి.పి.ఓ. అనురాధ , రాజేశ్వరి , సూపర్వైజర్ అనూష , కో ఆర్డినేటర్ బాలు , అంగన్వాడి టీచర్ లు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు. మనకు ఆదర్శం



కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: రాష్ట్ర ఐక్యత కోసం త్యాగం ఒకరు, దేశ ఐక్యత కోసం మరొకరు కృషి చేసిన మహనీయుల త్యాగాలే మనకు ఆదర్శమని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష వారి సేవలను కొనియాడారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 75 వ వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిలానీ భాష మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి యైన మహాపురుషుడు శ్రీ పొట్టి శ్రీరాములు ని వారి సేవలను కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడిగా నెహ్రూ మంత్రివర్గంలో హోం శాఖా మంత్రిగా ఉప ప్రధానిగా పదవులు నిర్వహించారని స్వాతంత్ర్యా నంతరం భారతదేశంలో విలీనం కావడానికి నిరాకరించిన హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాధీశులను సైనిక చర్యతో మట్టికరిపించి దేశంలో విలీనం చేసిన ఘనత వల్లభాయ్ పటేల్ కి దక్కుతుందని కనుక ఇలాంటి మహనీయులను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని ప్రసంగించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కోడుమూరు కో ఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు యన్ సి బజారన్న, ఓబిసి జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు జి .వెంకటస్వామి, రియాజుద్దీన్, డబ్ల్యు సత్య రాజు, షేక్ మాలిక్ భాష, కేశవ రెడ్డి, హుస్సేన్ బాషా, లోకరామయ్య, దస్తగిరి మొదలగువారు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 108 ఫిర్యాదులు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ



కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 108 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ..**

1) గవర్నమెంట్ టీచర్ ఉద్యోగం చేస్తున్న ఒక వ్యక్తి కాంట్రాక్టు బేసిస్ కింద మున్సిపాలిటీలో గానీ , కోర్టులో గానీ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి నా దగ్గర రూ. 50 వేలు తీసుకొని మోసం చేశాడని న్యాయం చేయాలని కర్నూల్ , ఒన్ టౌన్ కు చెందిన యుగంధర్ ఫిర్యాదు చేశారు.

2) నా చిన్న కుమారుడు ఇర్ఫాన్ భాష గత కొద్దిరోజులుగా కనిపించకుండా ఎక్కడికో వెళ్లిపోయాడని ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని అతని ఆచూకీ తెలిపి నాకు న్యాయం చేయాలని కర్నూలు, గడ్డ స్ట్రీట్ కి చెందిన ఖమ్ రున్నీసా ఫిర్యాదు చేశారు.

3) నా మొబైల్ కి పీఎం కిసాన్ పేరుతో ఒక నకిలీ లింకు వచ్చింది, నేను తెలియకుండానే దానిని ఓపెన్ చేశాను. నా బజాజ్ కార్డు నుండి గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కొక్కటీ రూ.35 వేల విలువ గల 3 సెల్ ఫోన్లు కొనుగోలు చేసి నా బజాజ్ కార్డు నుండి డబ్బులు కట్ అయ్యేవిధంగా చేశారని న్యాయం చేయాలని కర్నూలు , నిడ్జూర్ గ్రామానికి కు చెందిన శివశంకర్ ఫిర్యాదు చేశారు.

4) కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి భాస్కర్ అనే వ్యక్తి రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూల్ బుధవార పేటకు చెందిన రోజా రాణి ఫిర్యాదు చేశారు.

5) పెళ్లయి పదేళ్ల అయింది, నేను ప్రైవేట్ స్కూల్లో ఉద్యోగం చేస్తున్నాను. ఇద్దరు పిల్లలు ఉన్నారు. నా భర్త శాంతిరాజు రూ. 20 లక్షల వరకు ప్రైవేట్ సంస్థలలో నా పేరు మీద రుణాలు తీసుకొని చెల్లించడం లేదని, ఒక సంవత్సరం నుండి

నన్ను, నా పిల్లల్ని చూసు కోవడం లేదని, నన్ను అనుమానిస్తూ వేధిస్తున్నాడని న్యాయం చేయాలని కర్నూల్ అశోక్ నగర్ కు చెందిన మనోరంజని ఫిర్యాదు చేశారు.

6) ఆస్తులు పంచుకుని, నడవలేని స్థితిలో ఉన్న నన్ను నా కుమారులు , కోడళ్ళు చూసుకోవడంలేదని, బయటకు గెంటేశారని క్రిష్ణగిరి మండలం అమకతాడు గ్రామానికి చెందిన రామలక్ష్మమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సిఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



బండి ఆత్మకూరు డిసెంబర్15 యువతరం న్యూస్: స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో పీజీ ఆర్ఎస్ హాల్లో సోమవారం తహసిల్దార్ పద్మావతి, మండల అభివృద్ధి అధికారి గాయత్రిల ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏఈ లక్ష్మీనరసింహ, పంచాయతీ కార్యదర్శి అక్బర్,రమాదేవి, పిఓపిఆర్డి, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ-జనార్ధన ఆంజనేయ' స్వామి వారి దేవస్థానం చైర్మన్ గా వెంకటరామిరెడ్డి



బండి ఆత్మకూరు డిసెంబర్15 యువతరం న్యూస్: స్థానిక మండల కేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లకు సోమవారం నూతన ధర్మకర్తల పాలకమండలి సభ్యుల నియామకం నంద్యాల డివిజన్ ఆలయాల తనిఖీ అధికారి పి.హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించామని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ. నాగప్రసాద్ తెలియజేశారు. పాలకమండలి చైర్మన్ గా వెంకటరామిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించి సభ్యులుగా ఎస్. వెంకట్రామిరెడ్డి,కే.నాగ పుల్లయ్య,కే.శశికళ, ఎం. సురేంద్ర కుమార్, ఎం.జయంతి, కే.సురేష్,జె. రాజేశ్వరమ్మ, ఇ.లక్ష్మీదేవి లను ఎక్స్అఫిషియో సభ్యునిగా ఆలయం అర్చకులు వి. రాఘవయ్య చారి లను నియమించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి నాగకృష్ణారెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి,లక్ష్మి రెడ్డి,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె ఆర్డీవో ప్రజా సమస్యల

# ప్రజావేదికకు రెండు అర్జీలు



రేపల్లె డిసెంబర్ 15 యువతరం న్యూస్: రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెండు అర్జీలు వచ్చాయి. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామస్తుడు ముమ్మనేని నాగేశ్వరరావు గ్రామంలో తన భూమిని సర్వే చేసి హద్దులు నమోదు చేయవలసినదిగా కోరుతూ ఒక అర్జీ. రేపల్లె ఎనిమిదవ వార్డుకు చెందిన మల్లెపద్ది రవికిషన్ తన ఇంటి ముందు గల డ్రైనేజీ వ్యవస్థను మరమ్మతులు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ ఆర్డీవో రామలక్ష్మికి అందజేశారు.

# రేపల్లెలో పొట్టి శ్రీరాములు వర్ధంతి



రేపల్లె డిసెంబర్ 15 యువతరం న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా రేపల్లె ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవి క్లబ్ మైత్రి కపుల్స్ మరియు వాసవి క్లబ్ వనిత వారి సంయుక్త ఆధ్వర్యంలో పాత పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద గల పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు పొట్టి శ్రీరాములు త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో రేపల్లె పట్టణ ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు కాళేపల్లి ఈశ్వర బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుగ్గుల సుధర్శన్, పొన్నూరు గౌరీ రామ కుమారి , వేముల వెంకటేశ్వరరావు, మల్లిఖార్జునరావు, యెండూరి రాజేష్, సత్యవతి మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకులకు న్యాయం చేయాలి

## కడపజిల్లా ఆర్ ఎం పీ వైద్య సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు సగబాల మల్లేశ్వరయ్య



కడప ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: సోమవారం కడప నగరం అక్కయ్య పల్లెలోని ప్రథమ చికిత్స కేంద్రం నుండి కడప జిల్లా ఆర్.ఎం.పి, ఆర్ఎంపి వైద్య సంక్షేమ సంఘం, మాజీ అధ్యక్షులు సగబాల మల్లేశ్వరయ్య మాట్లాడుతూ.... 2017 సంవత్సరంలో నేటి రాష్ట్ర ప్రభుత్వం ఆర్.ఎం.పి, పి.ఎం.పి, వైద్యులుగా కొనసాగుతున్న వైద్యులు తమ బోర్డులపై వైద్యులని, క్లినిక్ అని ఉండకూడదని తెలిపింది. కావున రాష్ట్ర ప్రభుత్వం షరతులను సవరించి, ఇప్పటికైనా వారికి న్యాయం చేయాలని కోరారు. నేడు ప్రథమ చికిత్సల పేరిట సేవలందిస్తున్న వారికి, చట్టబద్ధ కల్పించాలని కోరారు. ఈ చట్టబద్ధతకు, ప్రథమ చికిత్సకు, చట్టబద్ధత, కల్పించే విషయంలో రిటైర్డ్ వైద్య మేధావుల, నిపుణుల, వారి సలహాలు తీసుకుని. పూర్వ రికార్డులను పరిశీలించి, ప్రథమ చికిత్స నిర్వాహకులకు న్యాయం చేయాలి. ఆర్ఎంపీ సగబాల మల్లేశ్వరయ్య కోరారు.

# జాతీయ ఫుట్ బాల్ కు నికిత రెడ్డి ఎంపిక



కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: స్థానిక లక్ష్మీపురం లోని రిట్జ్ పాఠశాలకు చెందిన వై నికిత రెడ్డి, గత నెలలో జరిగిన నవంబర్ 18 నుంచి 21వ తారీఖున అన్నమయ్య జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో చక్కటి ప్రతిభ కనపరిచి ఈనెల 18 నుంచి 24 వ తారీకు వరకు ఝార?ండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి ఎస్ఎఫ్ఐ అండర్ 14 ఫుట్ బాల్ బాలికల ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రతినిత్యం వహిస్తుంది, ఈ మేరకు పాఠశాలలో జరిగిన అభినందన సభ లో పాఠశాల సీఈవో జి గోపీనాథ్ మాట్లాడుతూ...క్రీడాకారిణి జాతీయస్థాయికి ఎంపిక కావడం చాలా గర్వించదగ్గ విషయం జాతీయస్థాయిలో కూడా చక్కటి ప్రతిభను ఘనపరిచి అని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల కో సీఈఓ గోపీనాథ్ సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను అభ్యసించడం వల్ల శారీరక దృఢత్వం మరియు మానసిక వికాసం చెందుతారు. అని ఆమె తెలియజేశారు ఈ అభినందన సభలో పాఠశాల డీన్ రాజేంద్రన్ మరియు ప్రిన్సిపల్ రాజ్ కమల్ వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర శ్రీనివాస్ కోచ్ బ్రహ్మ పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జిఇఎం పోర్టల్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం



కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: ఆసుపత్రి అడిషనల్ డి.ఎం.ఈ %ు% సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రభుత్వ ఈ%-%మార్కెట్ ప్లేస్ (జిఇఎం) పోర్టల్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్‌లో ఆసుపత్రి సిబ్బంది, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, రీజనల్ ఐ హాస్పిటల్ వైద్యులు మరియు వైద్య సిబ్బందికి జిఇఎం ఈ%-%పోర్టల్ వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వైద్యులు, పరిపాలనా సిబ్బంది, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొని, ప్రభుత్వ కొనుగోళ్ల ప్రక్రియలో జిఇఎం పోర్టల్‌ను సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై శిక్షణ పొందారు. ముఖ్యంగా జిఇఎం పోర్టల్ ద్వారా కొనుగోలు విధానం, సరఫరాదారుల ఎంపిక, ఆన్‌లైన్ ప్రక్రియలో అనుసరించాల్సిన నిబంధనలు వంటి విషయాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఆసుపత్రిలోని ప్రభుత్వ కొనుగోళ్ల వ్యవస్థను మరింత డిజిటలైజేషన్ వైపు నడిపించే ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, ఏవో, శ్రీనివాసులు, అకౌంటెంట్, లతీఫ్ బెగ్, జిఇఎం పోర్టల్ శిక్షణా సిబ్బంది యశ్వంత్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

Yuvatharam News
యువతరం న్యూస్
The Voice of youth
మంగళవారం-16-12-2025

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య



పాములపాడు డిసెంబర్ 15 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)నుంచి మంజూరైన నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, భానుముక్కల గ్రామానికి చెందిన గడ్డం.జీవన్ కి 15,000/- రూపాయలు చెక్కును నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య నాయకులతో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, కొత్తపల్లి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, మద్దూరు తిమ్మారెడ్డి, జూటూరు పూసల కృష్ణ, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ-రవీంద్ర, మాంద్ర.శివానందరెడ్డి పిఏ- మద్దిలేటి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# యువత క్రీడల్లో రానించాలి

### ప్యాపిలి మండల జనసేన నాయకురాలు రేణుక నాయక్



ప్యాపిలి టౌన్ డిసెంబర్ 15 యువతరం న్యూస్: భారత మహిళల జట్టు ప్రపంచ కప్ సాధించిన సమయంలో వారికి అభినందనలు తెలుపుతూ, సీతమ్మ తండా యువత కూడా క్రీడల్లో రాణించాలనే సదుద్దేశంతో ఇచ్చిన మాట ప్రకారం సోమవారం ప్యాపిలి మండల జనసేన నాయకురాలు రేణుక నాయక్ తన నివాసంలో సీతమ్మ తండా యువతకు క్రీడా సామాగ్రి ఐనా క్రికెట్ కీట్లు,వాలీబాల్, నెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకురాలు రేణుక నాయక్ మాట్లాడుతూ సీతమ్మ తండా యువత కోసం త్వరలోనే క్రీడా మైదానాన్ని కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు,కార్యకర్తలు, సీతమ్మ తండా యువత పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్




ఎమ్మిగనూరు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో ప్రజాదర్బార్‌కు నందవరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 120 అర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే స్వయంగా వినతిపత్రాలు తీసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా వినతులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన చర్యలు తీకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా కొత్త పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, ఇళ్లు, స్థలాలు/భూ సమస్యలు, నీటి కొళాయి కనెక్షన్లు, వీధి లైట్స్ , సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, గ్రావెల్ తదితర సమస్యలపై అర్జీలు అధికంగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య నందవరం టిడిపి పార్టీ అధ్యక్షులు ఖాసిం వలి, సింగిల్ విండో అధ్యక్షులు ధర్మాపురం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ ప్రాంత జిల్లా కేంద్రంగా ఎమ్మిగనూరు'నే ప్రకటించాలి

### సి.రంగయ్య




ఎమ్మిగనూరు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: కర్నూలు జిల్లా వెనుకబడిన పశ్చిమ ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తూ, నూతన జిల్లా కేంద్రంగా అన్ని రకాల వసతులు, భౌగోళిక అనుకూలత ఉన్న ఎమ్మిగనూరు పట్టణాన్నే ప్రకటించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి. రంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డిని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ, పశ్చిమ ప్రాంత అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ఆదోని జిల్లా ఏర్పాటు ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూనే, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాలకు ఎమ్మిగనూరు మాత్రమే భౌగోళికంగా కేంద్ర బిందువుగా ఉందని గుర్తుచేశారు. ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండటం, గాజుల దిన్నె ప్రాజెక్టు ద్వారా తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమై మాజీ ఎమ్మెల్యే బీవీ మోహన్ రెడ్డి కృషితో ప్రజలకు పుష్కలంగా నీరు అందుతుండటం, విద్యా, వైద్య, వాణిజ్య పరంగా పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుండటం వంటి అర్హతలను ఆయన ప్రస్తావించారు. ఇన్ని అర్హతలు ఉన్న ఎమ్మిగనూరును కాదని, ఆదోనిని జిల్లా కేంద్రం చేసి, కార్యాలయాల కోసం మాత్రం ఎమ్మిగనూరు భూములను తీసుకుంటామంటే ప్రజలు సహించరని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే ఈ విషయాన్ని పరిశీలించి, ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

# ఆదోని జిల్లా సాధన కై ప్రజలు ఉద్యమించాలి

### దీక్షకు సంఘీభావం ఎస్ సి ఎస్టీ బీసీ , మహిళా సమైక్య నాయకులు




ఎమ్మిగనూరు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్ ఎమ్మిగనూరుపట్టణంలోని లోని వైయస్సార్ సర్కిల్లో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో 6వ రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలు ఈరమ్మ నాయకులు ఏలీషమ్మ మరియమ్మ హుస్సేన్ బి రంగమ్మ కాసింబి దీక్షకులి కూర్చున్నారులి వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పడితే ఎమ్మిగనూరు మంత్రాలయం ఆలూరు పత్తికొండ నియోజకవర్గం ప్రయాణపరంగా సౌకర్యంగా ఉంటుందని ఆదోని జిల్లా డిమాండ్ ఈనాటిది కాదని 2012 సంవత్సరము నుండి అది ఉందని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో హామీ కూడా ఇవ్వడం జరిగిందని కాబట్టి ఆదోని జిల్లా డిమాండ్ ఈనాటిది కాదని అన్నారు ఆదోని జిల్లా సమంజసమైన నిర్ణయం అనే రైల్వే సౌకర్యం భౌగోళిక పరిస్థితులు రీత్యా కేంద్రంగా ఉంటుందని కొందరు నాయకులు దీన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఉద్యమం లో ప్రజలు నిదానంగా తీసుకొని ఇది ప్రజల శ్రేయస్సుకై పశ్చిమ ప్రాంత అభివృద్ధి వలసలు కరువు ఆగాలంటే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు గతంలో ఆదోని జిల్లా కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టామని మున్ముందు కూడా ఇంకా చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శేఖర్ కృష్ణ ఉదయ్ కాజా రఘు అప్రిది నల్లారెడ్డి జేఏసీ నాయకులు గణేష్ బతకన్నా వామపక్ష పార్టీ నాయకులు సత్తెన్న మరియు సత్యనారాయణ రెడ్డి ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో దళితుల పట్ల కొనసాగుతున్న వివక్షతను నిర్మూలించండి- కెవిపిఎస్

ఎమ్మిగనూరు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: ఎమ్మిగనూరు పట్టణం సోమప్ప సర్కిల్ లో అన్న క్యాంటీన్లో దళితుడైన సుమాల బాలు పై కొనసాగుతున్న కుల వివక్షపై కర్నూల్ కలెక్టరేట్ లో జరిగిన గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇచ్చిన కెవిపిఎస్ జిల్లా నాయకులు యన్.జి.కృష్ణ,రెడ్డిపోగు రమణ, భాస్కర్,ఆంటోనీ. వినతి పత్రం సోమవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మనూరు పట్టణానికి చెందిన సుమాల బాలు సన్నాఫ్ అంతోని కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణం, ఇంటి నెంబరు 13/187 నాలిగండ్లగేరి గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని,నిరుపేద మాదిగ కులమునకు చెందిన సుమాల బాలు ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వరకు చదువుకున్నాడని,వారి తండ్రి నిరుపేద చర్మకారుడు ఫుట్ పాత్ పై చెప్పులు కుట్టుకుంటూ జీవన కొనసాగిస్తూ ఉన్నాడని,ఆర్థిక సమస్యల రీత్యా కుటుంబ పోషణ నిమిత్తం గత సంవత్సరనర కాలం నుండి ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న సోమప్ప సర్కిల్ నందు గల అన్న క్యాంటీన్ లో సూపర్వైజర్ గా పనిచేస్తూ వస్తున్నాడని,కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగాలేక కళ్ళు తిరుగుతున్నట్లు అనిపిస్తే,పక్కనే ఉన్న ఎమ్మార్వో ఆఫీస్ ముందర ఉన్న టీ స్టాల్ లో టీ తాగినందుకు టైం చూస్తే అన్న క్యాంటీన్ ప్రతి రోజు ఉదయం 7:00 గంటలకు ఓపెన్ చేసేవారని అప్పటికే సమయం 6:30నిమిషాలు కావస్తుండడంతో ఇంకా 30 నిమిషాల టైం ఉన్నందున ,అన్న క్యాంటీన్ పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది బాలుతోపాటు టీ తాగడానికి వెళ్లడం జరిగిందని,డ్యూటీ పట్ల నిజాయితిగా ఉంటు డ్యూటీ సక్రమంగా చేసుకుంటూ వస్తున్నాడని,ఆ ఘటనను ఆధారంగా చేసుకొని అన్న క్యాంటీన్ కు భోజనం సప్లై చేసే మనోజ్ అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం సప్లై చేస్తున్న అన్నం క్వాంటిటీ తగ్గించి టోకెన్లు ఎక్కువ పెంచి వాటిని అమ్మి ,ఎక్కువ వచ్చే ఆదాయంలో తనకు కూడా వాటా కమిషన్ కావాలని కోరడంతో అందుకు నిరాకరించిన దళితుడైన బాలు పై కక్ష సాధింపు చర్యగా ఆనంద రెడ్డి అనే కాంట్రాక్టర్ కు తప్పుడు సమాచారం ఇచ్చి కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని,అది నమ్మిన ఆనంద రెడ్డి కాంట్రాక్టర్ దళితుడైన బాలును ఎలాంటి విచారణ కారణం లేకుండా డ్యూటీ నుంచి తొలగించడం జరిగిందని,జరిగిన అన్యాయాన్ని మున్సిపల్ కమిషనర్ గా దృష్టికి తీసుకెళ్తే మున్సిపల్ కమిషనర్ గారు ఈ ఘటన పైన విచారణ చేసి సూపర్వైజర్ గా పనిచేస్తున్న బాలు నిజాయితీగానే వర్క్ చేస్తున్నారని తిరిగి డ్యూటీలోకి తీసుకోవాలని అగ్రకుల కాంట్రాక్టర్ అనంద రెడ్డికి నాలుగు సార్లు ఫోన్ చేసి చెప్పినా కూడా బాలు దళితుడనే కారణంగా ఉద్యోగం నుండి తీసివేసిన ఎవరు అడగరని ధైర్యంతో నిరుపేద మాదిగ కులానికి చెందిన దళితుడిపై



కుల వివక్ష చూపిస్తున్నట్లుగా ప్రవర్తిస్తూ డ్యూటీ లోకి మరలా తీసుకోకుండా వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకొని,మరల ఉద్యోగం లోకి తీసుకునేలా ఆదేశాలు ఇవ్వమని కర్నూలు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది,దళితుడైన బాలుకు జరిగిన అన్యాయంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయలని లేదంటే జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఎమ్మిగనూరు నుండి గూడూరు మీదగా కర్నూలు కు నూతన రోడ్డు వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి

### సిపిఐ

ఎమ్మిగనూరు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: ఎమ్మిగనూరు నుండి గూడూరు మీదుగా కర్నూల్ వేళ్ళ పాడైపోయి గుంతలు పడి ప్రమాదాలకు నిలయంగా మారిన ఎమ్మిగనూర్ నుండి గూడూరు మీదుగా కర్నూలు వరకు నూతన రోడ్డు వేసి ఈ రోడ్డు మార్గాన ప్రమాదాలు నివారించాలని కోరుతూ సోమవారం రోజున సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కొండమ్మ చెరువు సమీపంలో పాడైపోయిన రహదారిలో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, సిపిఐ మండల కార్యదర్శి పీ రాజీవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి గూడూరు మీదగా కర్నూలు వరకు వెళ్ళే రహదారి గుంతల పడిపోయి దాదాపు ఆరు సంవత్సరాలు కావస్తున్న ఈ రోడ్ ను వెయ్యడంలో ఆర్ అండ్ బి అధికారులు దున్నపోతు మీద వర్షం కురిసే విధంగా వ్యవహరించడం బాధాకరమని వారు తెలిపారు. ఈ రోడ్డు మార్గాన కర్నూలు కి వెళ్లే వాహనాలు నిత్యం వందలలో ఉంటాయని అలాంటి రహదారిలో మోకాళ్ళ లోతు గుంతలు ఉండడం నిత్యం వాహనాలు



ప్రమాదానికి గురై ప్రజలు మరణించడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా వర్షాకాలంలో అయితే ఈ రోడ్డు మార్గాన వెళ్లాలంటే వాహనదారులు సాహసం చేయాలని ఈ రోడ్లు మొత్తం కూడా సముద్రాలను తలపిస్తాయని. ధైర్యం చేసి వెళ్లిన వాళ్లు కూడా ఆ గుంతలలో పడి చేతులు కాళ్లు విరిగొట్టుకున్న మరియు ప్రాణాలు పోయిన సందర్భాలు ఉన్నాయని వారు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు ఈ రహదారిలో గుంతలు పడడం వల్ల గుంతలను మూయడానికి డస్ట్ వేయడంతో వాహనాలు వచ్చి పోయేటప్పుడు పెద్ద ఎత్తున దుమ్ము ధూళి రోడ్డు ఇరుపక్కల ఉన్న పొలాల్లో పోయి పొలాలు పంటను నాశనం చేయడం జరిగిందని అంతేకాకుండా రాత్రిపూట వాహనాలు వెళ్లేటప్పుడు దుమ్ము విపరీతంగా గాల్లోకి లేచి ముందు వెళ్ళే వాహనం వెనుక వచ్చే వాహనానికి కనపడకుండా ప్రమాదాలు కూడా జరిగే సంఘటనలు కూడా ఉన్నాయని కాబట్టి తక్షణమే ప్రజల ప్రాణాలను కాపాడాలంటే ఎమ్మిగనూరు నుండి గూడూరు మీదుగా కర్నూలు కు కొత్త రోడ్ వేయాలని లేనిపక్షంలో ఈ రోడ్లో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతాయాని అట్టి పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ గా మేం చూస్తూ ఊరుకోమాని పోరాటాలతో ఆర్ఎంపీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు గుణపాఠం చెప్తామని వారు హెచ్చరించారు. ఈ కారిక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి విరూపాక్ష నాయుడు సిపిఐ నాయకులు దుర్గన్న.మాధవ్ ఏఐ వై ఎఫ్ చిన్న. తారక్.రాహుల్. వినోద్.సుధాకర్ పార్టీ నేతలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వర్గీయ కాటం

# రామకృష్ణుడు జ్ఞాపకార్థం అన్నదానము

### ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ కాటం ప్రకాష్



డోన్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: డోన్ పట్టణానికి చెందిన ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ కాటం ప్రకాష్,తన తండ్రి స్వర్గీయ కాటం రామకృష్ణుడు, జ్ఞాపకార్థం స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించి ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వందలాది మంది పల్లె ప్రజల ఆకలి తీర్చారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ హనీఫ్,డాక్టర్ ముజామిల్,పాల్గొని దాత,స్ఫూర్తి టీమ్ తో కలిసి భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా అన్నదానం చేయించిన కాటం ప్రకాష్ కి సూపర్డెంట్ డాక్టర్ హనీఫ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత ఎల్ఐసి కాటం ప్రకాష్, యు కొత్తపల్లి ఎల్ఐసి ఏజెంట్ రామచంద్రుడు, డాక్టర్ హనీఫ్,డాక్టర్ ముజామిల్,మధు, భాస్కర్,నారాయణ స్వామి,వసంత్, మౌలాలి,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి మీ సేవకుడిగా పని చేస్తా

### రాయవరం సర్పంచ్ అభ్యర్థి శాగొండా మల్లయ్య



నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: నన్ను ఆదరించి టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే మీ సేవకుడిగా పని చేస్తానని రాయవరం సర్పంచ్ అభ్యర్థి శాగొండా మల్లయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాయవరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూ టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరాడు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధిదీపాలు, పాఠశాల, అంగన్వాడి మరమ్మత్తు తోపాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులు కల్పించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మీ అమూల్యమైన ఓటును టీవీ రిమోట్ గుర్తుకు వేయాలని సూచించారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### సురాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆంగోత్ మతృ



నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన అభివృద్ధి జరిగినప్పుడే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని సురాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆంగోత్ మాతృ అన్నారు. సోమవారం సురాపూర్ గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ సమస్యల పైన అవగాహన కలిగిన వ్యక్తిగా నాకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ముందు ఉండి నడుపుతానని హామీ ఇచ్చారు. ప్రజలు ఓటు వేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించు మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, మహిళలు, యువకులు భారీగా పాల్గొన్నారు.

# గ్రామ అభిరుద్ధి నా లక్ష్యం

### బకారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి దోరెడ్ల రాములు



నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: బాకారం గ్రామ అభివృద్ధి తన లక్ష్యం అని గ్రామ సర్పంచ్ అభ్యర్థి దోరెడ్ల రాములు అన్నారు. సోమవారం బాకారం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బిజెపి మద్దతుతో స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెబుతుందని రైతు బంధు పథకం కింద ప్రతి సంవత్సరానికి రైతులకు రూ.15వేలు ఇస్తామని మోసం చేసిందని, సన్న వరికి రూ.500 బోనస్ ఇస్తామని మాయమాటలు చెప్పారని, రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి దగా చేశారని, రైతు బందు డబ్బులు పడని దయనీయ పరిస్థితికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు గ్రామాల్లో కాంగ్రెస్ కు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా సబ్సిడీతో సహకారం అందిస్తుందని కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉండి యూరియా సబ్సిడీతో అందజేస్తుందని, అకాల వర్షాలకు ఫసల్ బీమా యోజన కింద ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. వివిధ రకాల వ్యవసాయానికి సంబంధించిన యంత్రాలకు సబ్సిడీ అందజేయడం జరుగుతుందని గ్రామపంచాయతీలో రైతుల దగ్గర ఉన్న ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర కల్పిస్తుందని, సంచులు, హమాలి వారికి కూలి డబ్బులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని, పీఎం కిసాన్ రూ.6000 నేరుగా రైతులకు అందజేస్తుందని కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు రైతులకు అండగా నిలుస్తుందని అందుకు బీజేపీ మద్దతు దారులను గెలిపించాలని కోరారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

### అవుసలికుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థి మంగమ్మ




నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: గ్రామంలోని సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంగమ్మ అన్నారు. సోమవారం అవుసలికుంట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని తమకు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభివృద్ధి సంక్షేమం కొరకు అండగా ఉంటానని అన్నారు. గ్రామంలో మౌలిక వస్తువులు కల్పన కొరకు నిరంతరం పాటు పడతానని వెల్లడించారు. గ్రామంలోని సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. గ్రామస్తులు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని వేడుకున్నారు.ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### రాంపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శివకుమార్



నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: సర్పంచ్ అభ్యర్థిగా ఒక్కసారి అవకాశమిచ్చి చూడండి గ్రామాన్ని ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి రాంపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శివకుమార్ అన్నారు. సోమవారం లింగాల మండలం రాంపూర్ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వాడవాడల తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో ఎంతోమంది సర్పంచులు గ్రామాన్ని అభివృద్ధి చేశారు వారు చేయలేని అన్ని పనులను నేను అభివృద్ధి చేసి గ్రామాన్ని మోడల్ విలెజ్ గా మారుస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే వార్డు నెంబర్లు లక్ష్మి, కృష్ణయ్య, రాగుపతయ్య, కాశీం, బాలిశ్వరమ్మా, కవిత,బాలస్వామి, లను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో హన్మంత్, శ్రీనివాసులు, మల్లేష్, మల్లికార్జున, వెంకటస్వామి, కుర్మయ్య, జంగయ్య, సుదీర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# కదం తొక్కిన అనంత మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతలో భారీ బైక్ ర్యాలీ

**కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించిన వైసీపీ శ్రేణులు**

**వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి బుక్కరాయసముద్రం వరకు ర్యాలీ**

**కేంద్ర కార్యాలయానికి 4,55,840 సంతకాల ప్రతుల ప్రత్యేక వాహనం తరలింపు**





బుక్కరాయసముద్రం డిసెంబర్ 15 యువతరం న్యూస్: ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్న చంద్రబాబు సర్కారుకు వ్యతిరేకంగా 'అనంత' కదంతొక్కింది. వేలాది బైక్‌లతో నగరంలో ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేసింది. వైఎస్‌ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ.. ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు కొనసాగింది. వైఎస్‌ఆర్‌సీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, గుంతకల్లు సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి తనయ నైరుతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారి పొడవునా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ హోరెత్తించారు. నగరమంతా వైసీపీ జెండాలు రెపరెపలాడాయి. పాతూరులో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం చేరుకున్నాక డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత అనంతపురం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులు ఉంచిన ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి తాడేపల్లిలోకి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతను చూసైనా చంద్రబాబు తన నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేస్తే చంద్రబాబు వాటిని ప్రైవేట్‌పరం చేస్తూ తన బినామీలకు కట్టబెడుతున్నాడని మండిపడ్డారు. 2019 నాటికి రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక 26 జిల్లాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వైసీపీ హయాంలోనే 7 కాలేజీలు పూర్తి చేశామని, మిగిలిన కళాశాలల నిర్మాణాలు సైతం 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తయ్యాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను తన బినామీలకు కట్టబెడుతున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# పల్స్ పోలియో నిర్వహణపై అవగాహన శిక్షణ కార్యక్రమం





బుక్కరాయసముద్రం డిసెంబర్ 15 యువతరం న్యూస్: బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% వైద్య అధికారి డాక్టర్ తేహరున్నిస ఆధ్వర్యంలో డిసెంబర్ 21 వ తేది జరుగు పల్స్ పోలియో కార్యక్రమం పై వెలుగు కార్యాలయం నందు శిక్షణ నిర్వహించడం జరిగింది . వైద్యాధికారి మాట్లాడుతూ బుక్కరాయసముద్రం ఆరోగ్య కేంద్ర పరిధిలో గల 38 పోలియో బూత్ లలో గల సభ్యులకు, ట్రాన్సిస్ట్ పాయింట్ సభ్యులకు, మొబైల్ టీం సభ్యులకు పల్స్ పోలియో నిర్వహణ పైన అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని బుక్కరాయసముద్రం ఆరోగ్య కేంద్రం పరిధి నందు అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరముల పిల్లలు 4773 మంది ఉన్నారని వారందరికీ డిసెంబర్ 21 తేదీనే 100% పోలియో చుక్కలు వేయాలని తెలియజేశారు, అలాగే డిసెంబర్ 22 వ తారీఖు, మరియు 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి ఆదివారం రోజు చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి పల్స్ పోలియో చుక్కలు వేయాలని తెలియజేశారు, ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మూడు రూట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, రూట్ సూపర్వైజర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, అలాగే ఒక మొబైల్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు, డిసెంబర్ 21తారీఖున ఉదయం 7 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించి సాయంత్రం ఐదు గంటల వరకు పోలియో చుక్కలు వేయాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మోహన్ రావు, పిహెచ్ఎన్ సుజాత , డిప్యూటీ హెచ్ ఈ ఓ ఫాతిమా,పి హెచ్ సీ సూపర్వైజర్స్ విజయలక్ష్మి, సత్యనారాయణ శాస్త్రి, జానీ రాజ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి హెల్త్ అసిస్టెంట్లు ధనుంజయ , శివానంద మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ , మహిళా ఆరోగ్య కార్యకర్తలు ,అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ ఆయాలు వాలంటరీ వర్కర్లు ఆశా కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పంటలను మద్దతు ధరలతో కొనుగోలు చేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ**



యాడికి డిసెంబర్ 15 యువతరం న్యూస్: ధాన్యం, మొక్కజొన్న, పత్తి, అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జూలూరు మహమ్మద్ రఫీ సిపిఐ నాయకులు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని .ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, గోనె సంచులు సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తేమ శాతం, రంగు మారిందన్న కారణాలతో ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో రైతులు 75 కేజీల బస్తాను తక్కువ ధరకు అమ్మి భారీగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉన్నా మార్కెట్లో రూ.1600 నుంచి 1700కే కొనుగోలు జరుగుతోందని, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పత్తి రైతులు కూడా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వల్ల తీవ్రంగా నష్టపోయారని, సీసీఐ కేంద్రాల్లో అనేక కొర్రీలు పెట్టి ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి కల్పిస్తున్నారని ఆరోపించారు.రాయలసీమ జిల్లాల్లో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో అరటి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కిలో అరటి ధర రూ.0.50 కూడా రావడం లేదని తెలిపారు. వ్యాపారస్తుల సిండికేట్ వల్ల రైతుల ఆదాయం దెబ్బతింటోందని పేర్కొన్నారు. మొంథా తుఫాను కారణంగా భారీ నష్టం జరిగినప్పటికీ రైతులకు ఇప్పటివరకు సరైన నష్టపరిహారం అందలేదని, పంటల భీమా పథకాలు కూడా రైతులకు ఉపయోగపడడం లేదని విమర్శించారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘాలు పలు డిమాండ్లను ప్రకటించాయి. మద్దతు ధరలతో పాటు బోనస్ చెల్లించి పంటలు కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలు రైతులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ఆదుకోవాలని, పంటల భీమా ఉచితంగా అమలు చేయాలని, వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నబి రసూల్ గరిడీ శివన్న, సుబ్బారావు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర సమరయోధులు అమరజీవి పొట్టి శ్రీరాములు,సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 15 యువతరం న్యూస్:**



బుక్కరాయసముద్రం మండల పరిషత్ కార్యాలయం ఎంపీపీ దాసరి సునీత ఛాంబర్ నందు స్వాతంత్ర సమరయోధులు అమరజీవి పొట్టి శ్రీరాములు మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన దాసరి సునీత, ఎంపీడీవో సాల్మన్, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం స్వర్గీయ పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి దీక్షలోనే అమరులయ్యారు ఆయన మరణంతో 1953 అక్టోబర్ 1 తేదీన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది ఈయన జ్ఞాపకార్థమే నెల్లూరు జిల్లాను పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పిలవబడుతుంది ఈయనకు అమరజీవి మరియు ఆంధ్ర జాతిపిత అనే బిరుదులు వచ్చాయి అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్, భారతదేశం అంతా కలిసి ఉండేందుకు రాష్ట్రాలను ఏకతాటిపై తెచ్చేందుకు ఎంతో కృషి చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుకన్య, ఏపీఓ సుజాత, ఏవో హనుమంత్ రెడ్డి,సర్పంచులు మల్లికార్జున, నాగార్జున, వసంత కుమార్ తెలుగుదేశం నాయకులు ఆదినారాయణ, పెద్దప్ప, చదల నారాయణస్వామి జొన్న రామయ్య, పొడరాల రవీంద్ర, ఓబుళపతి, సోమశేఖర్, బుల్లె నారాయణస్వామి, గోవిందరెడ్డి, గంగాధర్ నారాయణస్వామి, బాలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డోన్ లో పొట్టి శ్రీరాములు వర్ధంతి ఘన నివాళులర్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



డోన్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: డోన్ పట్టణంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,ఆదేశాల మేరకు, డోన్ నియోజకవర్గంలో స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు,రాష్ట్ర వాణిజ్య శాఖ జనరల్ సెక్రెటరీ పాలుట్ల రఘురాం,డోన్ వాణిజ్య శాఖ అధ్యక్షులు మేడ రాఘవేంద్ర గుప్తా, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు,రాష్ట్ర మున్సిపల్ విభాగ జాయింట్ సెక్రెటరీ జాకీర్ హుస్సేన్, నంద్యాల జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్,మండల అధ్యక్షులు సోమేష్ యాదవ్,ప్యాపిలి మెట్టుపల్లె వెంకటేశ్వర రెడ్డి,డోన్ పట్టణ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ ఎర్రి స్వామి,12వ వార్డు కౌన్సిలర్ వడ్డే జనార్ధన్, మల్యాల శ్రీనివాస్ రెడ్డి, ఓబులాపురం సుధాకర్,మదన్ యాదవ్,దారా ప్రతాప్ రెడ్డి,సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వడ్డే రంగస్వామి,రాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 18వ అఖిల భారత మహాసభలు

**సిఐటియు జెండా ఆవిష్కరణ**



అమడగూరు డిసెంబర్ 15 యువతరం న్యూస్: ఓబుల దేవర చెరువు మండల పరిధిలోని సుందరయ్య కాలనీలో నాయకులు కార్మికుల సమక్షంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా జరిగే సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ వివి రమణ, రైతు సంఘం నాయకులు రమిరెడ్డిసిపిఎం మండల కన్వీనర్ కుల్లాయప్ప కాంతమ్మ అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో ముఖాముఖి రాచన్నగూడెంలో చిర్రి బాలరాజు

**రాచన్నగూడెంలో 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా' కార్యక్రమం**



జీలుగుమిల్లి డిసెంబర్ 15 యువతరం న్యూస్: మండలం రాచన్నగూడెం గ్రామంలో 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా' కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నిర్వహించారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలు లేకుండా చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని గ్రామస్థులు తమ సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు అందజేయగా, వాటిని స్వీకరించిన ఆయన సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలంటూ ఆదేశించారు. అనంతరం రాచన్నగూడెం, జిల్లెళ్లగూడెం, లంకాలపల్లి గ్రామాల క్రీడాకారులకు ప్రోత్సాహకంగా వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కరాటం సాయి, ప్రధాన కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు వనమా వెంకటేశ్వరరావు, శివాజీ, కుంజా రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, బందారు అనిల్, బోడపాటి వెంకటేశ్వరావు, కొప్పుల కార్తీక్, గొడుగుల కిరణ్, వీరమల్ల శ్రీను, పేరుబోయిన దాము, బరగడ రాజు, తోట పండు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణం స్లాబ్ పూర్తి

**దాతలకు కృతజ్ఞతలు -రాజు**



పులివెందుల డిసెంబర్ 15 యువతరం న్యూస్: పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గం లో నిర్మిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం లో భాగంగా మొదటి స్లాబ్ పనులు సోమవారం పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.... సేవాసమితి సేవల విస్తృతి కొరకు భవన నిర్మాణం ఆవశ్యకతను గుర్తించి ఇంతవరకూ సహృదయం తో స్పందించి సహాయ సహకారాలు అందించిన, అందిస్తున్న దాతలకు, ప్రజాప్రతినిధులకు,మీడియా బృందంకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. సోమవారం స్లాబ్ పనులు చేస్తున్న వారందరికి వాసవి హోటల్ సుబ్రహ్మణ్యం అల్పాహారం, మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో స్థల దాత పెరుమాళ్ళ రాజశేఖర్ గుప్తా, పబ్బతి జూవెలర్స్ దక్షిణా మూర్తి,సేవాసమితి సభ్యులు రాజు, మహమ్మద్ రఫీ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**మంత్రి నారా లోకేష్**



కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 17 వ తేదీ వరకు ఢిల్లీలో జరుగుతున్న 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ లో పాల్గొంటున్న కర్నూలు జిల్లా స్విమర్స్ ను రాష్ట్ర మానవ వనరుల శాఖా, ఐ టీ శాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఢిల్లీ పర్యటనకు వచ్చిన లోకేష్ ను సోమవారం న్యూ ఎంపీ ఫ్లాట్స్ లో క్రీడాకారులు పి. హేమలత, కె. శృతి, సిరి చేతన రాజ్, పి. లహరిలు కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఎంచుకున్న రంగంలో ప్రతిభ చాటుతూ ఉన్నతంగా రాణించాలని సూచించారు.


# నూతన భవన నిర్మాణం స్లాబ్ పూర్తి

**దాతలకు కృతజ్ఞతలు -రాజు**




పులివెందుల డిసెంబర్ 15 యువతరం న్యూస్: పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గం లో నిర్మిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం లో భాగంగా మొదటి స్లాబ్ పనులు సోమవారం పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.... సేవాసమితి సేవల విస్తృతి కొరకు భవన నిర్మాణం ఆవశ్యకతను గుర్తించి ఇంతవరకూ సహృదయం తో స్పందించి సహాయ సహకారాలు అందించిన, అందిస్తున్న దాతలకు, ప్రజాప్రతినిధులకు,మీడియా బృందంకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. సోమవారం స్లాబ్ పనులు చేస్తున్న వారందరికి వాసవి హోటల్ సుబ్రహ్మణ్యం అల్పాహారం, మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో స్థల దాత పెరుమాళ్ళ రాజశేఖర్ గుప్తా, పబ్బతి జూవెలర్స్ దక్షిణా మూర్తి,సేవాసమితి సభ్యులు రాజు, మహమ్మద్ రఫీ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు

### వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన ఉత్పత్తులు మాత్రమే రైతులకు విక్రయించాలి, ఏడీఏ అనిత



ముద్దనూరు డిసెంబర్ 15 యువతరం న్యూస్: ముద్దనూరు మండలంలోని ఎరువుల దుకాణాల్లో ప్రొద్దుటూరు ఎడిఏ యల్ అనిత ,స్థానిక మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్టారెడ్డి తో కలసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎడి ఏ అనిత మాట్లాడుతూ.... డీలర్ల స్టాక్ రిజిష్టర్లను పరిశీలించి గౌడౌన్ లో నిల్వల వివరాలను పరిశీలించినట్లు తెలిపారు.స్టాక్ రిజిష్టర్ లో గోడౌన్ లో నిల్వల వివరాలకు సరిగా లేకపోతే అటువంటి వాటికి,అలాగే అనుమతి పత్రాలు లేని వాటికి అమ్మకాల నిలుపుదల చేసినట్లు తెలిపారు.తరవాత డిబిటి మిషన్ లో అమ్మకాల వివరాలను పరిశీలించారు.అనంతరం ఎరువుల బస్తాలను రాండంగా బస్తాల తుకాన్ని పరిశీలించారు. అమ్మిన ప్రతి వాటికి రైతులకు నగదు బిల్లు ఇవ్వాలని సూచించారు.పారం ఓ లు లేకుండా ఎటువంటి ఎరువులు అమ్మరాదు అన్నారు.ప్రతి రోజు ధరల పట్టిక,స్టాక్ బోర్డ్ వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన వాటినే మాత్రమే రైతులకు అమ్మాలని తెలిపారు. ఎవరైనా అనామక ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వరహరి మరియు ఆయా దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణం స్లాబ్ పూర్తి

### దాతలకు కృతజ్ఞతలు -రాజు



పులివెందుల డిసెంబర్ 15 యువతరం న్యూస్: పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గం లో నిర్మిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం లో భాగంగా మొదటి స్లాబ్ పనులు సోమవారం పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.... సేవాసమితి సేవల విస్తృతి కొరకు భవన నిర్మాణం ఆవశ్యకతను గుర్తించి ఇంతవరకూ సహృదయం తో స్పందించి సహాయ సహకారాలు అందించిన, అందిస్తున్న దాతలకు, ప్రజాప్రతినిధులకు,మీడియా బృందంకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. సోమవారం స్లాబ్ పనులు చేస్తున్న వారందరికి వాసవి హెటల్ సుబ్రహ్మణ్యం అల్పాహారం, మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో స్థల దాత పెరుమాళ్ళ రాజశేఖర్ గుప్తా, పబ్బతి జువెలర్స్ దక్షిణా మూర్తి,సేవాసమితి సభ్యులు రాజు, మహమ్మద్ రఫీ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నాం

# అంకన్నగూడెంలో ప్రజలతో ముఖాముఖి

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

### పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా ప్రారంభం





జీలుగుమిల్లి డిసెంబర్ 15 యువతరం న్యూస్: జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం పంచాయతీలో 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా' కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సోమవారం ప్రారంభించారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలు లేకుండా చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా, వాటిని స్వీకరించిన ఆయన సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో క్రీడలను ప్రోత్సహించే దిశగా క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శులు కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు వెట్టి సింగరాజు, గోపి, శ్రీను, భాష, పద్దం వెంకటకృష్ణ, నాలి శ్రీను, కోలా మధు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయం





కర్నూలు మున్సిపాలిటీ డిసెంబర్ 15 యువతరం న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి చేసిన ప్రాణత్యాగం వెలకట్ట లేనిదన్నారు. పొట్టిశ్రీరాములు లేకపోతే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటయ్యేది కాదన్నారు. అమరజీవి భావితరాలు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు రామకృష్ణ, సుబన్న, డియస్ఓ కృష్ణమోహన్, సిబ్బంది కుర్మయ్య, కుమార్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14 వ తేదీ నుండి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

### ఇంధన పొదుపుతో మంచి భవిష్యత్తు

### విద్యుత్ పొదుపు అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి




కడప ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: ఇంధన పొదుపు తో మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యుత్ పొదుపు అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సభా భవన్ నందు ఈనెల 14వ తేదీ నుంచి 20 వ తేది వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలు,కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి,జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ తో కలిసి విడుదలచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంధనాన్ని పొదుపు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా భావి తరాలకు మంచి భవిష్యత్తు ను ఇవ్వవచ్చునని తెలిపారు.ఇంధన భద్రత, ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని అవసరమైన సమయంలోను విద్యుత్ ను ఉపయోగించుకోవడం ద్వార విద్యుత్ ఆదా అవుతుందన్నారు.ఈ కార్యక్రమం పర్యావరణాన్ని కాపాడుకోవడానికి,ఇంధన శక్తిని పొదుపు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి,ఇంధన శక్తిని పొదుపు చేయడం జీవితం లో ఒక భాగంగా చేసుకోవడానికి ప్రేరణ ఇస్తుందని తెలిపారు.ఇంధన శక్తిని పొదుపు చేయడానికి, ఇంధన శక్తి తయారు చేసే పరికరాలను ఉపయోగించడం,పునరుద్ధరణ వనరులను ఉపయోగించడం వంటి విధాలుగా ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలనితెలియజేశారు.తదుపరి ఇంధన సామర్థ్యం,పరిరక్షణ ప్రాముఖ్యత,విద్యుత్ ఆదా గురించి ప్రజలలో అవగాహన కల్పించుటకు ప్రసంగాలు,ర్యాలీలు మరియు విద్యార్థులలో అవగాహన కల్పించుటకు వ్యాసరచన పెయింటింగ్ పోటీలు మరియు వర్క్ షాప్, వేబినార్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భూతాపం మరియు వాతావరణ మార్పులనుఎదుర్కోవడానికి సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.భవిష్యత్ భావి తరాల వారికి వెలుగులు అందించడం కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తో విద్యుత్ పొదుపు చేయాలనీ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమము లో విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి గణిత వీడియో పోటీలో మెరిసిన ప్రతిభావంతులు జాతీయ గణిత దినోత్సవం

కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గణిత వేదిక, మరియు అల్లంరాజు చారిటబుల్ ట్రస్ట్, విజయవాడ సంయుక్తంగా, ఈ నెల 13,14తేదీల్లో విజయవాడ నుండి సమన్వయంతో ఆన్‌లైన్ విధానంలో రాష్ట్ర స్థాయి గణిత వీడియో పోటిని నిర్వహించారు. కర్నూలు కు చెందిన ప్రభుత్వ హైస్కూల్ (ఉర్దూ), విద్యార్థులు షేక్ అకీబా నిదా, షేక్ ఆయేషా రాష్ట్ర స్థాయిలో టాప్%-%10 ర్యాంకులు సాధించి, “ఎక్సప్లరింగ్ పరబోలాస్ ఇన్ రియల్ లైఫ్ ” అనే అంశంపై రూపొందించిన వారి అద్భుతమైన వీడియోకు అభినందన పత్రాలు పొందారు. ఈ విజయం, మార్గదర్శక ఉపాధ్యాయురాలు షేక్ షకీలా (గణితం) మార్గదర్శనం, కృషి సహకారం వల్ల సాధ్యమైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పరాజ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు, సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ గణిత వేదిక, కర్నూలు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఆరిఫ్ ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు.

# విద్యార్థుల్లో ఆత్మహత్యల ప్రభావం తగ్గించేందుకు సమిష్టి కృషి అవసరం

### ఒత్తిడిని జయించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి





నంద్యాల ప్రతినిధి డిసెంబరు 15 యువతరం న్యూస్:విద్యార్థుల్లో ఆత్మహత్యల ప్రభావాన్ని తగ్గించి, మానసిక ఒత్తిడిని జయించేలా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలు మరియు ఆత్మహత్యల నివారణకు సంబంధించి సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ (డిఎల్ఎంసీ) ఏర్పాటు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించి, ఆత్మహత్యలను నివారించేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి స్థాయిని అంచనా వేయడంతో పాటు, అవసరమైన సమయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు అందించాల్సిన మద్దతు ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కళాశాలలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడానికి కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అదే విధంగా క్యాంపస్‌లలో ర్యాగింగ్ వంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. చదువుతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు మరియు సహపాఠ్య కార్యకలాపాల వైపు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై అధిక ఒత్తిడి పెట్టకుండా, వారికి నచ్చిన రంగాల్లో ప్రతిభ కనబర్చేందుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. కళాశాలల్లో విద్యార్థులను పోల్చడం లేదా గ్రేడింగ్ చేయడం కాకుండా, అందరినీ సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పీఎస్సీ %ఆ% కెవిఎస్సీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. శశికళ, అదనపు ప్రభుత్వ న్యాయవాది ఏ. వెంకటేశ్వర్లు, డీవిఈఓ శంకర్ నాయక్, బాలల సంరక్షణ అధికారి డి. స్వప్న ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్





కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 15 యువతరం న్యూస్: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని వారి త్యాగం మరువలేనిదని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ తెలిపారు. సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక పూల బజార్ లో వారి విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతిని అధికారంగా జరుపుకోవాలని ప్రకటించింది కూటమి ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు విగ్రహం స్థాపన కొరకు అమరావతి లో 5 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు.నగరంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి, దేశానికి తమ వంతు సేవ చేయాలన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న నిరాహారదీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో 1952 డిసెంబర్ 15న అసువులు బాసారని తెలిపారు.ఆంధ్రుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారన్నారు. ఆయన చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ, రాష్ట్రాభివృద్ధికి అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్,బీసీ సంక్షేమ అధికారి ప్రసున్న తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించండి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు కలెక్టరేట్ డిసెంబర్ 15 యువతరం న్యూస్: జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వాడకంలో పొదుపుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఇంధన పరిరక్షణ మరియు సంరక్షణ కి సంబంధించిన వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంధన పొదుపు వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు. రోజు రోజుకు విద్యుత్ వాడకం అధికం అవుతున్న నేపథ్యంలో విద్యుత్ వృధా కాకుండా ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ను సమర్థవంతంగా వినియోగించుకునేలా విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు.పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వపు పోటీలు, కళాశాల విద్యార్థులకు వర్క్ షాపులు నిర్వహించి విద్యుత్ సంరక్షణ పై అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాలు, ఇతర వినియోగదారులకు, రైతులకు విద్యుత్ పొదుపు ఆవశ్యకత, సమర్థవంతంగా వినియోగించుకోవడం పై వివరించాలన్నారు. వినియోగదారులకు కరపత్రాలను పంపిణీ చేసి విద్యుత్ ఆదా గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ,ఏపీఎస్పీడిసిఎల్ డి.ఈ,ఎ.ఇ లు పాల్గొన్నారు.



# ఓర్నాయనో.. బ్రెడ్ తినే అలవాటుందా..? అయితే, ఆ సమస్య రావడం పక్కా అంట..

ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. మీరు క్రమం తప్పకుండా బ్రెడ్ తీసుకుంటుంటే జాగ్రత్తగా ఉండాలని.. వైట్ బ్రెడ్ చాలా సమస్యలను కలిగిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి ఇప్పుడు బ్రెడ్ అనేక రకాలుగా లభిస్తుంది. సాధారణంగా, బ్రెడ్‌లో శుద్ధి చేసిన పిండిని కలుపుతారు. వైట్ బ్రెడ్‌లో ఫైబర్ కంటెంట్ అస్సలు ఉండదు. ఇది కాకుండా, బ్రెడ్ పాతబడటం వల్ల చాలా నష్టాలు ఉన్నాయి. ఎక్స్‌పైరీ డేట్ అయిపోయిన వాటిని తినడం వల్ల పలు సమస్యలు వచ్చే అవకాశం ఉంది.. అయితే.. బ్రెడ్ తినడం వల్ల మలబద్ధకం వస్తుందా? అది ఆరోగ్యానికి ఎంత మంచిది..? ప్రమాదకరం? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. బ్రెడ్ తినడం సాధారణంగా సురక్షితమని భావిస్తారు. బ్రెడ్ సులభంగా జీర్ణమవుతుందని, ఇది కడుపు సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతారు. తరచుగా ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు, వారు రోటీకి బదులుగా బ్రెడ్ తినడం ప్రారంభిస్తారు. కానీ వైద్య శాస్త్రం ఈ విషయాలను సరైనవిగా పరిగణించదని నిపుణులు చెబుతున్నారు.

### బ్రెడ్ మలబద్ధకానికి కారణమవుతుంది..

ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ వివరిస్తూ, బ్రెడ్‌లో దాదాపు ఫైబర్ ఉండదు. దీని కారణంగా జీర్ణవ్యవస్థ ప్రభావితమవుతుంది. ఫైబర్ ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది మలవిసర్జనను సులభతరం చేస్తుంది. ఫైబర్ లేకపోవడం వల్ల మలవిసర్జనలో ఇబ్బంది ఏర్పడుతుంది. మీరు బ్రెడ్‌ను క్రమం తప్పకుండా తింటే, శరీరానికి తగినంత ఫైబర్ అందదు..

# ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు?



విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో 'ఆదర్శ కుటుంబం 47) సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. టైటిల్, పోస్టర్ తోనే పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసిన ఈ సినిమా విషయంలో ఒక ఆసక్తికరమైన చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జరుగుతోంది. సాధారణంగా త్రివిక్రమ్ సినిమా అంటే టైటిల్ అనౌన్స్ మెంట్ తో పాటే మ్యూజిక్ డైరెక్టర్ పేరు కూడా బయటకు వచ్చేస్తుంది. కానీ ఈసారి పోస్టర్ లో టెక్నీషియన్స్ లిస్ట్ చూస్తే సంగీత దర్శకుడి పేరు కనిపించకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా నిజానికి సినిమా లాంచ్ సందర్భంగా స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ట్విట్టర్ లో ఈ ప్రాజెక్ట్ గురించి చాలా ఎమోషనల్ గా పోస్ట్ చేశారు. "ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాంబో ఇది" అంటూ విషెస్ చెప్పారు. దీంతో ఈ సినిమాకు తమనే మ్యూజిక్ ఇస్తున్నారని చాలామంది ఫిక్స్ అయ్యారు. కానీ అధికారిక పోస్టర్ లో ఆయన పేరు లేకపోవడంతో, ఆయన కేవలం ఒక అభిమానిగా లేదా శ్రేయోభిలాషిగా విష్ చేశారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. త్రివిక్రమ్ కి అలాగే హారికా హాసిని బ్యానర్ కి తమన్ ఆస్థాన సంగీత విద్వాంసుడి లాంటి వారు. 'అల వైకుంఠపురములో' నుంచి మొన్నటి 'గుంటూరు కారం' వరకు అతనే కంటిన్యూ అవుతున్నాడు. మరోవైపు 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ పేరు గట్టిగా వినిపిస్తోంది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా తీస్తున్న 'స్పిరిట్' సినిమాకు కూడా ఆయనే పనిచేస్తున్నారు. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో హర్షవర్ధన్ కు మంచి పేరుంది. ఈ 'ఆదర్శ కుటుంబం' టైటిల్ కింద 47' అనే పవర్ ఫుల్ ట్యాగ్ ఉంది కాబట్టి, ఆ ఇంటెన్సిటీకి తగ్గట్టుగా హర్షవర్ధన్ అయితే న్యాయం చేస్తారని త్రివిక్రమ్ భావించి ఉండవచ్చు. కానీ దీనిపై క్లారిటీ ఇవ్వకపోవడం వెనుక పెద్ద ప్లానే ఉండి ఉంటుంది. సినిమా రిలీజ్ ను 2026 సమ్మర్ కు ప్లాన్ చేశారు. అంటే చేతిలో గట్టిగా నాలుగు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ మూడు నెలల్లో షూటింగ్ పూర్తి చేసినా, పోస్ట్ ప్రొడక్షన్, మ్యూజిక్ సిట్టింగ్స్ కు కనీసం నెల రోజులు పడుతుంది. 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్! ఈ పాటికే మ్యూజిక్ డైరెక్టర్ ను ఫైనల్ చేయకపోతే పనులు ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది. బహుశా మ్యూజిక్ డైరెక్టర్ ను ఫైనల్ చేసి ఉంటారు కానీ, సరైన సమయంలో సర్ ప్రైజ్ ఇవ్వాలని దాచిపెట్టి ఉండొచ్చు. ఇంతకుముందు త్రివిక్రమ్ 'గుంటూరు కారం' విషయంలో మ్యూజిక్ డైరెక్టర్ మార్పులపై జరిగిన రచ్చ మనకు తెలిసిందే. బహుశా ఆ అనుభవంతో ఈసారి తొందరపడి పేరు ప్రకటించకూడదని నిర్ణయించుకున్నారేమో. లేదా అనిరుధ్ లాంటి స్టార్ ను రంగంలోకి దింపే ఆలోచనలో ఉన్నారా అనేది కూడా తెలియాల్సి ఉంది. త్రివిక్రమ్ సినిమాలకు మ్యూజిక్ ఎంత పెద్ద ప్లస్ అయ్యిందో తెలిసిందే. కాబట్టి ఈసారి ఆ మ్యాజిక్ రిపీట్ చేసే బాధ్యత ఎవరికి అప్పగిస్తారో చూడాలి.

# రోషన్ 'మోగ్లీ'.. సెన్సార్ అలా ఇచ్చిందేంటి?

**ఈ మేరకు ఇప్పటికే సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ తో ప్రకటించిన మేకర్స్..**

**తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్ ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది.**



ప్రముఖ యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాల లీడ్ రోల్ లో రెండో సినిమాగా మోగ్లీ రూపొందిన విషయం తెలిసిందే. కలర్ ఫోటో మూవీతో నేషనల్ అవార్డు అందుకుని అందరి దృష్టిని ఆకర్షించిన సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. విభిన్న అంశంతో రూపొందిన మోగ్లీ మూవీ డిసెంబర్ 12వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొద్ది రోజుల క్రితం మేకర్స్ అనౌన్స్ చేశారు. అంతకుముందే ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. టీజర్, ట్రైలర్ సహా పలు ప్రమోషనల్ కంటెంట్ ను విడుదల చేసి ఆడియన్స్ లో మోగ్లీ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశారని చెప్పాలి. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? అయితే డిసెంబర్ 12న బాలయ్య అఖండ 2: తాండవం మూవీ.. ప్రేక్షకుల ముందుకు రాబోతుండడంతో మోగ్లీ వాయిదా పడింది. డిసెంబర్ 13వ తేదీన థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ మేరకు ఇప్పటికే సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ తో ప్రకటించిన మేకర్స్.. తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్ ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మేకర్స్ అనౌన్స్ చేయకపోయినా.. సోషల్ మీడియాలో సెన్సార్ సర్టిఫికెట్ వైరల్ గా మారింది. 160 నిమిషాల రన్ టైమ్ తో మోగ్లీ మూవీ ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు అందులో పొందుపరిచి ఉంది. అంతే కాదు.. మోగ్లీ మూవీ ఫైనల్ కాపీని చూసిన సెన్సార్ బోర్డు అధికారులు.. సినిమాకు ఏ సర్టిఫికెట్ ఇవ్వడం గమనార్హం. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా ఎందుకంటే ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ లో ఎలాంటి సెన్సిటివ్ కంటెంట్ ఎక్కడా కనిపించలేదు. టీజర్, ట్రైలర్ లో కూడా అలా ఏం లేదు. కానీ సెన్సార్ అధికారులు మాత్రం ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. నిజానికి మూవీలో హింస, లైంగిక సన్నివేశాలు, అసభ్యకరమైన భాష వంటి అంశాలు ఉంటే ఏ సర్టిఫికెట్ ఇస్తుంటారు. సినిమాలు టీవీలో ప్రసారం కావడానికి ముందు కొన్ని సీన్స్ ట్రిమ్ చేయాలని చెబుతారు. సినిమాను 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే చూడాలని చెబుతారు. అయితే ఇప్పుడు మోగ్లీకి ఏ సర్టిఫికెట్ రావడం చర్చనీయాంశంగా మారింది. టీజర్, ట్రైలర్ లో సెన్సిటివ్ పాయింట్స్ లేకపోవడంతో అంతా డిస్కస్ చేసుకుంటున్నారు. కానీ అధికారులు జారీ చేయడంలో సినిమాలో సెన్సిటివ్ పాయింట్స్ ఉండవచ్చేమో. మరి సినిమా రిలీజ్ అయితే కానీ తెలియదు కదా.. వేచి చూడాలి.

# వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి



ఒక్కో సారి చిన్న ఆలోచన మొత్తం అన్ని పరిస్థితుల్ని మార్చేస్తుంది. సినీ ఇండస్ట్రీ కూడా దీనికి అతీతం కాదు. ఓ చిన్న ప్రమోషనల్ ఐడియా తమ సినిమా రూపురేఖల్నే మార్చేసిందని చెప్తున్నారు టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన రవి శంకర్. పుష్ప2 సినిమాకు బీహార్ లో చేసిన ఈవెంట్ వల్ల మూవీకి మంచి క్రేజ్ రావడంతో పాటూ కలెక్షన్లు కూడా బాగా పెరిగాయని ఆయన చెప్పారు. తెలుగు సినిమాలకు నార్త్ లో క్రేజ్ ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? ఈ మధ్య టాలీవుడ్ సినిమాలకు నార్త్ లో మంచి క్రేజ్ ఏర్పడటం వల్ల అక్కడ్నుంచి విపరీతమైన కలెక్షన్లు వస్తున్నాయి. బాహుబలి సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన పుష్ప2 వరకు అన్నీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్లు అవగా, ఆ సినిమా కలెక్షన్లలో ఎక్కువ భాగం నార్త్ నుంచి వచ్చినవే. బాహుబలి మూవీ తెలుగు రాష్ట్రాల మార్కెట్ నుంచి రూ.330-రూ.350 కోట్లు కలెక్ట్ చేస్తే నార్త్ ఇండియా, హిందీ, ఓవర్సీస్ నుంచి రూ.1000 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా బీహార్ ఈవెంట్ తో పెరిగిన కలెక్షన్లు పుష్ప2 కూడా నార్త్ లో అలానే మ్యాజిక్ చేసింది. సౌత్ నుంచి దాదాపు రూ.320 కోట్లు వసూలు చేసిన పుష్ప2, నార్త్ ఇండియా, బాలీవుడ్, ఓవర్సీస్ నుంచి రూ.900 కోట్లకు పైగా వసూలు చేసిందని, మరీ ముఖ్యంగా బీహార్ నుంచి ఈ సినిమాకు వచ్చిన కలెక్షన్లు ఎవరూ ఊహించలేదని రవి శంకర్ వెల్లడించారు. దానికి కారణం బీహార్ లో చేసిన భారీ ఈవెంటేనని, ఆ ఈవెంట్ చేయాలనే ఆలోచన చాయ్ బిస్కెట్ టీమ్ నుంచి వచ్చిందని ఆయన చెప్పారు. 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్! ఏదొక రోజు వేల కోట్ల బ్రాండ్ గా మారుతుంది పుష్ప2 ప్రమోషన్స్ కోసం పెద్ద కంపెనీలతో మీటింగ్స్ ఏర్పాటు చేశాక, శరత్, అనురాగ్ నుంచి బీహార్ ఈవెంట్ ఆలోచన వచ్చిందని, ఆ ఈవెంట్ తర్వాతే సినిమాకు హిందీ మార్కెట్ లో హైప్ ఒక్కసారిగా ఊపందుకుందని, ఆ రీజన్ తోనే తమకు హిందీ బాక్సాఫీస్ నుంచి అదనంగా రూ.500 కోట్ల ఆదాయం వచ్చిందని, మైత్రీ మరియు చాయ్ బిస్కెట్ కలిసి స్టార్ట్ అయ్యాయని, అప్పటినుంచి తాము చాయ్ బిస్కెట్ తో కలిసే వర్క్ చేస్తున్నామని, ఇప్పుడు చాయ్ షాట్స్ తో కలిసి వర్క్ చేయడానికి ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని, ఏదొక రోజు చాయ్ షాట్స్ వేల కోట్ల బ్రాండ్ గా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చాయ్ బిస్కెట్ ను ప్రశంసిస్తూ రవి శంకర్ చేసిన ఆ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# బేబమ్మ డ్యాన్స్.. ఇది ఎవరు గుర్తించలేదే..!

**కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల దాకా చేయగా అమ్మడిలో ఉన్న స్పెషల్ టాలెంట్ ని మన మేకర్స్ గుర్తించలేదు.**

ఉప్పెన సినిమాతో తెలుగులో సూపర్ హిట్ అందుకున్న బేబమ్మ అలియాస్ కృతి శెట్టి తెలుగులో వరుస ఫ్లాపులు ఫేస్ చేస్తుండగా కోలీవుడ్ లో మాత్రం అమ్మడికి మంచి అవకాశాలు వస్తున్నాయి. కోలీవుడ్ స్టార్ కార్తితో వా వాతియార్ సినిమా చేసింది కృతి శెట్టి. ఈ సినిమాను తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్ తో రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా ఈవెంట్ లో కార్తి కృతి శెట్టిపై చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల దాకా చేయగా అమ్మడిలో ఉన్న స్పెషల్ టాలెంట్ ని మన మేకర్స్ గుర్తించలేదు. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? కృతి శెట్టిలోని ఆ టాలెంట్.. కార్తి మాత్రం కృతి శెట్టిలోని ఆ టాలెంట్ గుర్తించాడు. ఈవెంట్ లో మాట్లాడుతూ కృతి శెట్టి డ్యాన్స్ బాగా చేస్తుందని. తనతో మాత్రం సెకండ్ మీటర్ లో చేయి మిగతా 3, 4 ఇంటి దగ్గర పెట్టిరా అని చెప్పానని సరదాగా మాట్లాడారు కార్తి. కృతి శెట్టి యాక్టింగ్ గురించి అందరు చెప్పారు కానీ ఆమె డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ఇలా చెప్పలేదు. అందరు అమ్మడి రోల్స్ మీద రొటీన్ అంటూ కామెంట్ చేయడమే కానీ ఆమెలోని ఈ డ్యాన్స్ టాలెంట్ ని ఎంకరేజ్ చేయట్లేదు. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా కనీసం కృతి శెట్టి డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ప్రస్తావించిన సందర్భాలు లేవు. కానీ కార్తి స్పెసిఫిక్ గా కృతి శెట్టి డ్యాన్స్ గురించి చెప్పడంతో అందరు కృతిలోని ఈ టాలెంట్ ని మన వాళ్లు ఎందుకు వాడుకోలేదని అంటున్నారు. కృతి శెట్టి కోలీవుడ్ ప్రయత్నాలు ఒకదానికి మించి మరొకటి అనేలా ఉన్నాయి. వా వాతియార్ తో పాటు రవి మోహన్ తో జీనీ, ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె చేస్తుంది కృతి శెట్టి. డ్యాన్స్ ప్రధానంగా కృతికి అవకాశాలు.. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి అన్నగారు వస్తారు సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ముందుకు వస్తుంది కృతి శెట్టి. మరి కార్తి చెప్పినట్టుగా ఆమె డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ బాగుంటే మాత్రం తెలుగులో డ్యాన్స్ ప్రధానంగా అయినా కృతికి అవకాశాలు ఇస్తారేమో చూడాలి. కృతి శెట్టి కూడా తెలుగులో మళ్లీ బిజీ అవ్వాలని తెగ ప్రయత్నాలు చేస్తుంది. ఉప్పెన సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న కృతి శెట్టి ఆ తర్వాత వరుస ఆఫర్లు అందుకుంది. ఐతే ఆ టైంలో అన్ని వర్క్ అవుట్ అవుతాయనే ఉద్దేశ్యంతోనే కృతి శెట్టి ఆ సినిమాలు చేసింది. ఐతే బ్యాడ్ లక్ వల్ల సినిమాలన్నీ వరుసగా నిరాశ పరుస్తూ వచ్చాయి. ఐతే కోలీవుడ్ లో మాత్రం ఈసారి పకడ్బందీ ప్లానింగ్ తో వెళ్తుంది కృతి శెట్టి. కార్తి సినిమా హిట్ పడితే అక్కడ బోణీ తెరిచినట్టే. ఇక ప్రదీప్ లాంటి యూత్ హీరోతో నటించడం తో తమిళ్ లో ఆమెకు మరిన్ని ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు.


# 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్!



సాధారణంగా ప్రతి మహిళలో కూడా 30 ఏళ్లు వచ్చాయి అంటే శరీరంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే అటు ఆహారం విషయంలో ఇటు మానసికంగా ఎంతో దృఢంగా ఉండాలని వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. ఇకపోతే మరికొంతమంది 50 ఏళ్ల వయసుకి చేరువలో కూడా ఎవరు ఊహించని స్టంట్స్ చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. అలాంటి వారిలో ప్రముఖ నటి ప్రగతి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 50 ఏళ్ల వయసుకి అత్యంత చేరువలో ఉన్న ఈమె ఒకవైపు నటిగా రాణిస్తూనే.. మరొకవైపు పవర్ లిఫ్టింగ్ లో భారతదేశానికి సిల్వర్ మెడల్స్ సాధించి అందరిని ఆశ్చర్యపరిచింది. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? ఇకపోతే తాజాగా జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2025 లో కూడా పాల్గొని డెడ్ లిఫ్ట్ విభాగంలో గోల్డ్ మెడల్, స్క్వాట్, బెంచ్ ప్రెస్ రెండు విభాగాల్లో సిల్వర్ మెడల్ అందుకుంది. ఓవరాల్ గా సిల్వర్ మెడల్ గెలుచుకున్నట్టు ప్రగతి చెప్పుకొచ్చింది. అలా నాలుగు మెడల్స్ సాధించి భారతదేశానికి గొప్ప పేరు తీసుకువచ్చింది. ఈ విజయం తర్వాత ఇండియాకి తిరిగి రావడంతో అభిమానులు , కుటుంబ సభ్యులు ఈమెకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా ఈ పోటీలకు వెళ్లకు ముందు కొన్ని రోజులుగా జిమ్ లో ఆమె కష్టపడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అందులో ఒక వీడియో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించింది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా ముఖ్యంగా పవర్ లిఫ్టింగ్ తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్న ప్రగతి ఇప్పుడు జంపింగ్ చేసి తన స్టామినా ఏంటో నిరూపించింది. జిమ్ లో ఎక్సర్సైజ్ లో భాగంగా ఒక పెద్ద ఉడెన్ బాక్స్ పైకి ఎటువంటి సహాయం లేకుండా జంప్ చేసి తన ఫిట్నెస్ ఎలా ఉందో చెప్పకనే చెప్పేసింది. మొత్తానికైతే ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడం అంటూ కామెంట్ చేస్తున్నారు. మరి కొంతమంది సాహసాలు చేయడానికి వయసుతో సంబంధం లేదు అని కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి అయితే ప్రగతి టాలెంట్ కి అభిమానులు, నెటిజన్లు, సెలబ్రిటీలు ఇలా ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి ప్రగతి విషయానికి వస్తే ఒకప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఈమె.. కరోనా వచ్చిన తర్వాత ఖాళీగా ఉండలేక సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ వైరల్ అయింది. పబ్లిక్ లో కూడా తీన్మార్ స్టెప్పులతో విపరీతంగా పాపులారిటీ అందుకున్న ఈమె .. ఇప్పుడు ఏకంగా పవర్ లిఫ్టింగ్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మెడల్స్ సాధిస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. ఏది ఏమైనా ఒకవైపు నటిగా మరొకవైపు ఇలా తన క్రేజ్ పెంపొందించుకుంటోంది ప్రగతి.

# 45 భాషల్లో రామాయణ.. నెవ్వర్ బిఫోర్ ఏమో!

పవిత్ర ఇతిహాసం రామాయణం ఆధారంగా బాలీవుడ్ లో భారీ రేంజ్ లో రామాయణ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. ప్రొడ్యూసర్ నమిత్ మల్హోత్రా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఆ సినిమా మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదలవ్వనున్నాయి. సినిమాలో రాముడి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ , సీతగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, రావణుడిగా స్టార్ హీరో యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే యాక్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ఆడియన్స్ లో రామాయణ ప్రాజెక్టుపై భారీ అంచనాలు ఉండగా.. రీసెంట్ గా మేకర్స్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి వాటిని ఆకాశాన్ని తాకేలా పెంచారు. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? విజువల్ వండర్ గా సినిమా ఉండనుందని చెప్పకనే చెప్పిన గ్లింప్స్.. సోషల్ మీడియాలో ఇప్పటికే ట్రెండింగ్ లో ఉంది. అంతలా అందరినీ ఆకట్టుకుంది. అయితే రామాయణ మేకర్స్ గ్లింప్స్ అరబిక్ వెర్షన్ ను ఇటీవల రిలీజ్ చేశారు. దీంతో సినిమాను అరబిక్ భాషలో కూడా విడుదల చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారని అందరినీ ఫుల్ క్లారిటీ వచ్చేసింది. అయితే గ్లింప్స్ అరబిక్ వెర్షన్ ను విడుదల చేయడం ద్వారా సినిమా గ్లోబల్ ప్రమోషనల్ క్యాంపెయిన్ ను మేకర్స్ ప్రారంభించినట్లు అయింది. ఎందుకంటే ఓవరాల్ గా రామాయణ ప్రపంచవ్యాప్తంగా 45-50 భాషల్లో విడుదల అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇలా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎప్పుడూ జరిగినట్లు లేదు. అన్ని భాషలంటే నెవ్వర్ బిఫోర్ ఏమో. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా నిజానికి.. అరబ్ దేశాల్లో రామాయణం ఆధారంగా నిర్మించిన మూవీ ఇప్పటివరకు ఏం లేదు. కానీ రామాయణ, మహాభారతాలను అరబిక్ భాషలోకి అనువదించే ప్రయత్నాలు జరిగాయి. ప్రముఖ లెబనీస్ కవి వాడి-అల్-బుస్తానీ 2013లో రామాయణాన్ని అరబిక్ లోకి అనువదించారు. కువైట్‌కు చెందిన అబ్దుల్లా అల్ బరూన్ కూడా ఇతిహాసాలను అరబిక్ లో అనువదించారు. ఇప్పుడు రామాయణ మూవీ అరబిక్ లో కూడా రానుంది. సినిమాలోని కొన్ని పాత్రల పేర్లు స్థానిక సంస్కృతికి అనుగుణంగా మార్చుతారని కూడా ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా రామాయణ మేకర్స్.. భారీ ప్లాన్ తో ముందుకు వెళ్తున్నారు. తమదైన శైలిలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరి బాలీవుడ్ రామాయణకు అరబ్ దేశాల్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో వేచి చూడాలి.



%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.